తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
08 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 118
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

- అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు కు ప్రధాని హామీ
- ఇరు దేశాల మధ్య ఉన్నతస్థాయి భేటీలో పలు చర్చలు



న్యూఢిల్లీ, మాల్దీవులకు గతంలో మాదిరే భారత్ అండ ఉంటుందని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. అన్ని రంగాల్లో అండగా ఉంటామని అన్నారు. భారత ప్రధాని నరేంద్రమోదీ , మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మధ్య సోమవారం ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. భేటీ అనంతరం

-మిగతా 2 లో




## తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

- కల్పవృక్ష వాహన సేవలో దర్శనమిచ్చిన శ్రీవారు
- మాడవీధుల్లో ఆకట్టుకున్న కళాబృందాల ప్రదర్శనలు
- నేటి గరుడోత్సవానికి భారీగా ఏర్పాట్లు చేసిన టిడిడి

తిరుమల,
కలియుగదైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం ఉదయం కల్పవృక్ష వాహన సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుమల మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కల్పవృక్ష వాహనంపై శ్రీవారి వైభవాన్ని తిలకించి భక్తులు పులకించిపోయారు. రాత్రి స్వామివారికి సర్వభూపాల వాహనసేవ

-మిగతా 2 లో



## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

రెండు రాష్ట్రాల్లో నేడు ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ,
జమ్మూ కశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు పక్రియ మంగళవారం ఉదయం ప్రారంభం కానుంది. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. ఈ రెండు రాష్ట్రాల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతను సీఈసీ ఏర్పాటు చేసింది. అందుకోసం భారీగా బలగాలను మోహరించింది.

-మిగతా 2 లో

# ₹11,713.49 కోట్లు వరద సాయం ఇవ్వండి



- రాష్ట్ర పునర్విభజన సమస్యలు పరిష్కరించండి..
- ఎల్‌డబ్ల్యూఈలో ఆ మూడు జిల్లాలలను తిరిగి చేర్చండి.
- ఐపీఎస్ అధికారుల సంఖ్యను పెంచండి..
- అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వినతి

న్యూఢిల్లీ
ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ బిజీ బిజీగా గడుపుతున్నారు. రాష్ట్ర అభివృద్ధి పనులు, పెండింగ్ నిధులకు సంబంధించిన విషయాలపై డిస్కస్ చేసేందుకు వరుసగా కేంద్ర మంత్రులతో భేటీ అయ్యారు. ఇందులో భాగంగానే కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు త

-మిగతా 2 లో




## మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు

సిఎం రేవంత్ ఢిల్లీ పర్యటనపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,
మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు చెప్పేందుకే ముఖ్యమంత్రి హస్తిన పర్యటనలు చేస్తున్నారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు. పేద ప్రజలు గూడు చెదరగొట్టేందుకు ఢిల్లీలో తన భాసులతో మంతనాలు చేస్తున్నారని అరోపంచారు. సిఎం ఢిల్లీ పర్యటనలతో ప్రజలకు

-మిగతా 2 లో



## తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం


- ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణ
- ఆయుధాలు వదిలేసిన 13 వేల మందికి పైగా మావోలు
- గరిజనులకు అభివృద్ధి పథకాలు చేర్చాలన్నదే లక్ష్యం
- మావోయిస్ట్ ప్రభావిత రాష్ట్రాల సమావేశంలో అమిత్ షా

న్యూఢిల్లీ,
మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరుకుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు

-మిగతా 2 లో

## మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా


- ప్రభుత్వానికి వ్యక్తిగత ఎజెండా లేదు
- చెరువుల, నాలాల ఆక్రమనలు తొలగించాల్సిందే
- గత పదేళ్లలో నగరం చుట్టూ చెరువుల ఆక్రమణలు
- మూసీ సుందరకీరణలో పేదలకు న్యాయం చేస్తున్నాం
- విమర్శలే ఎజెండాగా విపక్షాలు పనిచేస్తున్నాయి
- డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క స్పష్టీకరణ



హైదరాబాద్,
తెలంగాణలో నాలాలు, చెరువులు అక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపుతుంది. అందులోభాగంగా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైడ్రాపై విపక్షాలు

-మిగతా 2 లో

## పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు




- సచివాలయం కూల్చేస్తారా అంటూ ప్రశ్న
- హైడ్రా కూల్చివేతలపై అసద్ ఆగ్రహం

నిజామాబాద్,
హైడ్రా కూల్చివేతలపై ఎంఐఎం చీఫ్, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ మరోసారి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కొన్ని ప్రభుత్వ భవనాలను ఎఫ్‌టీఎల్‌లో కట్టారు.. వాటిని కూల్చేస్తారా అని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్డు కూడా ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉంది తొలగిస్తారా అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీస్, సెక్రటేరియట్, ప్రముఖుల ఘాట్‌లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయి. వాటిని కూడా కూల్చేస్తారా అంటూ ÷ర్ అయ్యారు. ఎవ్వరు అడ్డొచ్చిన మూసీ సుందరీకరణ ఆగదంటూ సీఎం రేవంత్

-మిగతా 2 లో

## 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లింపు

- నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై సిబిఐ వెల్లడి
- పంకజ్ కుమార్ చేతుల మిదుగా లీకైనట్లు గుర్తింపు




న్యూఢిల్లీ,
నీట్ యూజీ 2024 పేపర్ లీక్ కేసు దేశవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తులో భాగంగా సీబీఐ కీలక విషయాలు గుర్తించింది. ఈ వ్యవహారంలో మొత్తంగా 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ఈ కేసుకు సంబంధించి కేంద్ర దర్యాప్తు సంస్థ గతవారం మూడో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. పరీక్ష జరగడానికి కొద్ది గంటల ముందే ఝార్ఖండ్‌లోని హజారీబాగ్‌లోని ఒయాసిస్ స్కూల్

-మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# మాల్దీవులకు ఎల్లవేళలా భారత్ అండ

(మొదటి తరువాయి)

ఇద్దరు నేతలు సంయుక్త ప్రకటన చేశారు. ఈసందర్భంగా మాల్దీవులతో భారత్‌కున్న చిరకాల స్నేహం గురించి మోదీ గుర్తు చేశారు. ద్వీప దేశానికి కష్టమొస్తే.. ఆదుకునే విషయంలో ముందుండే తొలి దేశం భారత్ అని పేర్కొన్నారు. దానిని నిర్ధరించేలా కొవిడ్ వ్యాక్సిన్ల సరఫరా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు సహాయం చేయడం గురించి ప్రస్తావించారు. మాల్దీవుల్లో రూపే కార్డుతో పేమెంట్ సేవలు ప్రారంభించి, తొలి లావాదేవీని మోదీ, ముయిజ్జు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ముందుగా ముయిజ్జు, మాల్దీవుల ప్రతినిధి బృందానికి నా ఆహ్వానం. మన బంధం శతాబ్దాల నాటిది. భారత్.. మాల్దీవులకు అతి దగ్గరి పొరుగు దేశం, సన్నిహిత మిత్ర దేశం. మా నైబర్‌హుడ్ పాలసీ, సాగర్ విజన్‌లో మాల్దీవులది కీలక స్థానం. ఈ దేశం కోసం స్పందించే దేశాల్లో భారత్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఒక పొరుగు దేశంగా ఎల్లప్పుడూ మా బాధ్యతలు పూర్తిగా నిర్వహించాం. మన సహకారానికి వ్యూహాత్మక దిశానిర్దేశర చేసేలా అడుగులు వేస్తున్నాం. మాల్దీవుల ప్రజల ప్రాధాన్యాలకు మేం ఎంతో విలువిస్తాం. ఈ క్రమంలోనే ట్రెజరీ బిల్లుల విషయంలో ఉపశమనం కల్పించాం. మీ అవసరాలకు అనుగుణంగా.. 400 మిలియన్ల డాలర్ల, 3 వేల కోట్ల రూపాయల కరెన్సీ స్వాప్ అగ్రిమెంట్‌పై సంతకం చేశాం అని మోదీ వెల్లడించారు. అలాగే ఒక ఎయిర్ పోర్టు ప్రారంభించామని, 700 హౌసింగ్ యూనిట్స్‌ను నిర్మించి ఇచ్చామని చెప్పారు. పోర్టు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలనే ప్రణాళికలు ఉన్నాయని చెప్పారు. అడ్డు, బెంగళూరులో దౌత్య కార్యాలయాల ఏర్పాటుపై ఈ ఇద్దరు నేతలు చర్చించారు. ఈసందర్భంగా ముయిజ్జు మాట్లాడుతూ.. తమ దేశంలో పెట్టుబడులు పెంచేందుకు భారత్‌తో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ టూరిజం మార్కెట్‌కు భారత్ అతిపెద్ద సోర్స్ వెల్లడించిన ఆయన.. భవిష్యత్తులో టూరిస్టుల సంఖ్య పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తంచేశారు. వీరిద్దరూ ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భేటీ అయ్యారు.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

(మొదటి తరువాయి)

జరగనుంది. మరోవైపు బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలకు భక్తులు పోటెత్తుతున్నారు. దీంతో గోవిందనామ స్మరణతో సప్తగిరులు మార్మోగుతున్నాయి. భక్తులు వాహన సేవలను తిలకించి భక్తిపారవశ్యంలో మునిగి తేలుతున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలగకుండా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరువీధులు భక్తులతో నిండిపోయి. గోవింత నామస్మరణలతో మారుమోగుతున్నాయి. తిరుమల శ్రీనివాసుని నవరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మరోవైపు శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో వివిధ కళాకారుల సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధానంగా.. శ్రీవారికి ఘనంగా నిర్వహించే గరుడ వాహనసేన మంగళవారం సాయంత్రం 6.30 నుంచి రాత్రి 11గంటల వరకు జరగనుంది. ఈ గరుడ వాహన సేవ కోసం టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. గరుడసేవను తిలకించేందుకు లక్షలాదిగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసులు, టీటీడీ భద్రతాధికారులతో కలిసి భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. దానిలో భాగంగా.. నేటి అర్ధరాత్రి నుంచి కనుమ రహదారుల్లో ద్విచక్రవాహనాలను నిషేధించటంతో పాటు, కొండ కింద అలిపిరి దగ్గర వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన గరుడ సేవకు పెద్ద సంఖ్యలో వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని టీటీడీ ఈవో శ్యామలరావు అన్నారు. మాడవీధుల గ్యాలరీ రెండు లక్షల మంది భక్తులు వాహనసేవను తిలకించేందుకు వీలు ఉందని చెప్పారు. క్యూలైన్ల నుంచి మాడవీధుల కూడలికి పెద్దసంఖ్యలో భక్తులు చేరుకునేలా చర్యలు తీసుకున్నామన్నారు.

# రూ.11,713.49 కోట్లు వరద సాహాయం ఇవ్వండి

(మొదటి తరువాయి)

అంశాలపై ఇరువురు చర్చించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు నిధులు కేటాయించాలని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ ప్రక్షాళన, మూసీ సుందరీకరణకు సంబంధించిన వివరాలను ఖట్టర్‌కు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఖట్టర్‌తో భేటీకు ముందు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. సెప్టెంబర్‌లో కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలమైన తెలంగాణకు వరద సహాయం పెంచి త్వరగా అందించాలని రేవంత్ అమిత్ షాను కోరారు. దీంతో పాటు సుధీర్ఘ కాలంగా పెండింగ్?లో ఉన్న రాష్ట్ర విభజన అంశాలను పరిష్కారించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో భారీ వర్షాలతో దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులకు రూ.11,713.49 కోట్లు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్రమంత్రితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం భేటీ అయ్యారు. తెలంగాణలో ఆగస్టు 31 నుంచి నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు కురిసిన భారీ వర్షాలు రాష్ట్రంపై తీవ్ర ప్రభావం చూపాయని సీఎం తెలిపారు. 37 మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షకుపైగా పశువులు, ఇతర మూగ జీవాలు మృతిచెందాయని, 4.15 లక్షల ఎకరాల్లో పంటతో పాటు రోడ్లు, కల్వర్టులు, కాజ్‌వేలు, చెరువులు, కుంటలు, కాలువలు దెబ్బతిన్నాయని కేంద్ర మంత్రి షా దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతు పనులను తాము వెంటనే చేపట్టామని వివరించారు. ఆయా పనులకు రూ.5,438 కోట్లు విడుదల చేయాలని సెప్టెంబరు రెండో తేదీన తాను లేఖ రాసిన విషయాన్ని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. రాష్ట్రంలో పంట, ఇతర నష్టాలపై కేంద్ర బృందం పర్యటించి మౌలిక వసతుల పునరుద్ధరణ, మరమ్మతులకు రూ.11,713 కోట్ల మేర నష్టం వాటిల్లిందని సెప్టెంబరు 30వ తేదీన నివేదిక సమర్పించిందని సీఎం తెలిపారు. ఆ నిధులు పునరుద్ధరణ, మరమ్మతుల పనులకు ఎంతమాత్రం సరిపోవని ముఖ్యమంత్రి తెలిపారు. వాటిని ఇప్పటి వరకు విడుదల చేయనందున వెంటనే ఆ నిధులు విడుదల చేయాలని కోరారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి ఎస్‌డీఆర్‌ఎఫ్ మొదటి, రెండో విడతల కింద తెలంగాణకు రూ.416.80 కోట్లను కేంద్రం విడుదల చేసిందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి తెలియజేశారు. పునరుద్ధరణ, మరమ్మతు పనులకు విడుదల చేసే నిధులను గతంలో ఎస్‌డీఆర్‌ఎఫ్ పనులకు సంబంధించిన నిధులు ఉపయోగానికి ముడిపెట్టవద్దని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఎస్‌డీఆర్‌ఎఫ్‌కు సంబంధించిన నిధులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే వ్యయం చేస్తామని కేంద్ర మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత (ఎల్‌డబ్ల్యూఈ) జిల్లాల నుంచి తొలగించిన ఆదిలాబాద్, మంచిర్యాల, కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలను ఎల్‌డబ్ల్యూఈలో తిరిగి చేర్చాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఎల్ డబ్ల్యూఈ ప్రభావిత రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్‌లతో తెలంగాణకు సరిహద్దు ఉండటంతో రాష్ట్ర భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. అంతర్గత భద్రతను దృష్టిలో ఉంచుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామాల్లో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. 1,065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. తెలంగాణ సరిహద్దుల్లోని ములుగు జిల్లా పేరూరు, ములుగు, కన్నాయిగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల, మహా ముత్తారం, కాటారం వంటి పోలీస్ స్టేషన్లను బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ పోలీస్ శాఖ కొత్తగా నియమితులైన పోలీసు సిబ్బందికి గ్రేహౌండ్స్ ద్వారా తీవ్రవాద వ్యతిరేక వ్యూహాల్లో శిక్షణ ఇప్పిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. 2024-25 సంవత్సరంలో ఈ రకమైన శిక్షణకు అదనపు బడ్జెట్ రూ.25.59 కోట్లు అవసరమని, ఆ మొత్తాన్ని విడుదల చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# తీవ్రవాదం అంతానికి కలిసి పనిచేద్దాం

(మొదటి తరువాయి)

ప్రభావిత రాష్ట్రాలపై కేంద్రం దృష్టిపెట్టినట్లు తెలిపారు. అమిత్ షా అధ్యక్షతన మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాల సీఎంల సదస్సు ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టు తీవ్రవాదం అంతం కోసం అన్ని రాష్ట్రాలు సహకరించాలని పిలుపునిచ్చారు. దేశంలో మావోయిస్టు తీవ్రవాదం తుదిదశకు చేరింది. మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఇప్పటివరకు 13 వేల మందికి పైగా మావోయిస్టులు ఆయుధాలు వదిలేశారు. 2024లో 202 మంది మావోయిస్టులు మృతిచెందగా.. 723 మంది లొంగిపోయారు. భవిష్యత్తులో మరింత స్ఫూర్తితో ఒకే లక్ష్యంతో ముందుకెళ్లాలి. ఛత్తీస్‌గఢ్ విజయం అందరికీ ప్రేరణగా నిలుస్తోంది. అక్కడ కొందరు మావోయిస్టులు లొంగిపోయారని అమిత్ షా పేర్కొన్నారు. మావోయిస్టు రహితంగా మార్చేందుకు అన్ని రాష్ట్రాలు సహకరించాలని షా పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఛత్తీస్‌గఢ్ సీఎం, డీజీపీని ఆయన అభినందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ప్రయోజనాలు ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. పదేళ్లలో మోదీ సర్కార్ చేసిన అభివృద్ధి గురించి వివరించారు. 'పదేళ్లలో 11,500 కిలోమీటర్ల మేర రోడ్ నెట్‌వర్క్‌తో పాటు 15,300 సెల్‌ఫోన్ టవర్లను ఏర్పాటుచేశాం. 165 ఏకలవ్య ఆదర్శ పాఠశాలలు ఏర్పాటుచేశాం. గతంలో హింసాత్మక ఘటనలు 16,400కు పైగా జరిగాయి. ప్రస్తుతం ఇలాంటి ఘటనలు 7,700లకు తగ్గాయని వెల్లడించారు. పౌరులు, భద్రతా బలగాల మరణాలు 70 శాతం తగ్గాయి. హింస ప్రభావిత జిల్లాలు 96 నుంచి 42కు తగ్గాయి. హింసాత్మక ఘటనలు నమోదయ్యే పోలీసుస్టేషన్ల సంఖ్య 465 నుంచి 171కి తగ్గింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోనే ఇది సాధ్యమైందని అమిత్ షా పేర్కొన్నారు.హింస మార్గంలో ఏం సాధించలేమని.. జన జీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టులకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. హింస మార్గాన్ని వీడే మావోయిస్టుల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. వాటిని వినియోగించుకుని ప్రజల్లోకి రావాలని మావోయిస్టుల కు ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా సూచించారు. ఈ సమావేశంలో 2023, మార్చి 31వ తేదీ నాటికి దేశంలో నక్సలిజం అంతం, అర్బన్ నక్సల్స్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. మావోయిస్టు కార్యకలాపాలను కట్టడి చేయడంతో పాటు పోలీస్ సామర్థ్యాన్ని పెంపొందించడంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర చాలా బాగా పనిచేశాయని ఆయన పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం వికసిత భారత్ లక్ష్యంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే వికసిత భారత్ సాధించాలంటే గిరిజనులు, ఆదివాసీలు సైతం అందులో భాగస్వామ్యం కావాలన్నారు.

## కాశ్మీర్, హర్యానాల ఫలితాలపై ఉత్కంఠ

(మొదటి తరువాయి)

మంగళవారం ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభమవుతుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. భద్రత చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులతోపాటు భద్రతా దళాలను మోహరించినట్లు తెలిపింది. అలాగే ఓట్ల లెక్కింపు జరిగే ప్రదేశాల్లో సీసీ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు వివరించింది. తొలుత 7.30 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తామని స్పష్టం చేసింది. అనంతరం ఈవీఎంలో నమోదైన ఓట్ల పక్రియ ప్రారంభమవుతుందని సీఈసీ పేర్కొంది. జమ్మూ కశ్మీర్‌లో మొత్తం 90 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ అసెంబ్లీ ఎన్నికలు మూడు విడతలుగా.. సెప్టెంబర్ 18, సెప్టెంబర్ 25, అక్టోబర్ 1వ తేదీన జరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 60 శాతంపైగా ఓటింగ్ నమోదయింది. దాదాపు దశాబ్దం తర్వాత జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. అదీకూడా ఆర్టికల్ 370 రద్దు అనంతరం జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు ఇవి. నేపథ్యంలో జమ్మూ కశ్మీర్ ఓటర్ ఏ పార్టీకి పట్టం కడతాడనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇక ఎగ్జిట్ పోల్స్‌లో మాత్రం నేషనల్ కాన్ఫరెన్స్‌తో పొత్తు పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయావకాశాలున్నాయని స్పష్టం చేశాయి.

## మూసీ ప్రాజెక్టు మూటల లెక్కలు

(మొదటి తరువాయి)

ఏం ప్రయోజనం ఒనగురిందో చెప్పాలని కెటిఆర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేవలం పది నెలల కాలంలో 23 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు ఎంత మేర లబ్ది చేకూర్చారో చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పది నెలలో కాలంలోనే ఢిల్లీకి 23 సార్లు చక్కర్లు కొట్టారని, ఇందులో ప్రజల ప్రయోజనం ఏముందో, ఇప్పటివరకు ముఖ్యమంత్రి పర్యటనల కారణంగా రాష్ట్రానికి వచ్చిన నిధులెన్నో లెక్కలు ప్రకటించాలని అన్నారు. కనీసం ÷÷-లట్ ఛార్జీల ఖర్చంతా నిధులైనా ఈ రాష్ట్రానికి తీసుకువచ్చారా..? అని ఎద్దేవా చేశారు. అత్యధిక సార్లు ఢిల్లీ పర్యటన చేసిన ముఖ్యమంత్రిగా రికార్డు సృష్టించే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ పర్యటనలు ప్రజల కోసమా లేదంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మెప్పించడానికా..? ఎందుకు ఢిల్లీ వెళ్తున్నారో చెప్పాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. మూసీలో కొల్లగొట్టే వేల కోట్ల రూపాయల లెక్క చెప్పేందుకే ఆయన ఢిల్లీ వెళ్లారన్నారు. పేదల గూడు కూల్చేందుకు రాహుల్ గాంధీతో, అధిష్టానంతో చర్చలు జరుపుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర పాలన గాలికి వదిలి గాలిమోటర్ ఎక్కుతున్న రేవంత్ తీరుపైన కెటిఅర్ మండిపడ్డారు. ప్రజల అవసరాలను పక్కన పెట్టి చీటికిమాటికి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తుండటం చూస్తుంటే ప్రజలకు మంచి చేయటం కన్నా ఢిల్లీ బాసులకు జై కొడితే తన సీటుకు ఎలాంటి ఢోకా ఉండదని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లున్నారని కెటిఆర్ విమర్శించారు.

## 144 మంది అభ్యర్థులు డబ్బులు చెల్లింపు

(మొదటి తరువాయి)

నుంచి పంకజ్ కుమార్ అనే వ్యక్తి చేతుల మీదుగా నీట్ ప్రశ్నాపత్రం లీకైనట్లు సీబీఐ గుర్తించింది. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్ సహకారంతోనే పేపర్ బయటకు వచ్చినట్లు ఛార్జిషీట్‌లో పేర్కొంది. నీట్ పరీక్ష జరిగిన రోజు (మే 5న) ఉదయం 8 గంటలకు ప్రశ్నాపత్రాలు పాఠశాలకు చేరుకున్నాయి. ఆ సమయంలో పరీక్షా కేంద్రానికి కోఆర్డినేటర్‌గా ఉన్న హసనుల్ హక్.. ఐఐటీ జెంషడ్‌పుర్‌కు చెందిన ఓ సివిల్ ఇంజినీర్‌ను ప్రశ్నాపత్రం బాక్సు ఉన్న గదిలోకి పంపించాడు. ప్రత్యేకమైన టూల్‌కిట్ సాయంతో ఆ పె÷-టటెను తెరిచాడు. ప్రశ్నాపత్రం మొత్తాన్ని ఫొటో తీసుకున్నాడు. అనంతరం దాన్ని యథావిధిగా పె÷-టటెలో పెట్టి మునుపటి మాదిరిగా సీల్ చేశాడు.బయటకు వచ్చిన తర్వాత ఆ క్వశ్చన్ పేపర్‌ను ఓ గెస్ట్‌హౌస్‌లో ఉన్న మరో వ్యక్తికి పంపించాడు. అక్కడున్న తొమ్మిది మంది వైద్య విద్యార్థులు ప్రశ్నాపత్రానికి సమాధానాలు పూర్తిచేశారు. వాటిని వివిధ ప్రాంతాల్లో ఉన్న గ్యాంగ్ సభ్యులకు పంపించారు. అనంతరం డబ్బులు చెల్లించిన అభ్యర్థులకు వాటిని చేరవేసినట్లు సీబీఐ దర్యాప్తులో వెల్లడైంది. ఈ పేపర్ లీకేజీ వ్యవహారం గురించి 298 మంది సాక్షులు, 290 డాక్యుమెంట్లు, 45 మార్గాల్లో లభించిన సమాచారం ఆధారంగా 5500 పేజీల ఛార్జ్‌షీట్‌ను సీబీఐ రూపొందించింది.

## పేదల జోలికి వస్తే ఊరుకునేది లేదు

(మొదటి తరువాయి)

రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశం అయింది. నిజామాబాద్ నగరంలోని ఖిల్లారోడ్‌లో నిర్వహించిన సభలో అసదుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కబ్జాల తొలగింపులో పేదలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ హామీల్లో పేదల సంక్షేమం ఉందని మర్చిపోవద్దని చెప్పారు. సెక్రటేరియట్‌తో పాటు బాపు ఘాట్ ఇలా మరెన్నో ప్రముఖ కట్టడాలు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర పరిపాలన విభాగం ఎఫ్‌టీఎల్‌లో ఉన్నప్పుడు లేని ఇబ్బంది పేదల ఇండ్లు ఉంటే ఇబ్బంది ఏమిటని అని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము మద్దతు ఇస్తామని, కానీ పేదలు ఇబ్బందులు పెట్టొద్దని సూచించారు.

## మాది ముమ్మాటికీ ప్రజా ఎజెండా

(మొదటి తరువాయి)

ఆరోపణలు గుప్పిస్తున్నాయి. హైడ్రా పేరుతో తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ విపక్షాలపై ఆయన మండిపడ్డారు. హైడ్రాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అనేక అభివృద్ధి కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు.ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి అన్నారు. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం అని భట్టి వివరించారు. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాల్సి ఉందని భట్టి వివరించారు.

# పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ మరణకాండను ఆపివేయాలి.

-పశ్చిమ ఆసియాలో అమెరికన్ సామ్రాజ్యవాద దురాక్రమణ విధానాలపై పోరాడుదాం.

-వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా





**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండను నిరసిస్తూ సోమవారం రోజు వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్లో సిపిఐ,సిపిఎం, సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ,ఎం సి పి ఐ యు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్,ఎస్ యు సి ఐ,ఆర్.ఎస్.పి,ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ధర్నా నిర్వహించారు.గాజా ప్రాంతంలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దేశం గత సంవత్సరం అక్టోబర్ 7న దాడులు మొదలుపెట్టి నేటికి సంవత్సరం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఆయా పార్టీల రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపుమేరకు అరగంటసేపు ధర్నా నిర్వహించారు.పాలస్తీనా ప్రజలపై దాడులు నిలిపివేయాలి,అమెరికా సామ్రాజ్యవాదం నశించాలి, ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, భారత ప్రభుత్వ అమెరికా ఇజ్రాయిల్ అనుకుల విధానాలు విడనాడాలి అంటూ మొదలగు నినాదాలు చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య ఎం సిపిఐ యు రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావు లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి ఎస్ యు సి ఐ రాష్ట్ర నాయకులు గంగాధర్ ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి నవీద్ హకీమ్ లు మాట్లాడారు.రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత అమెరికా పశ్చిమాసియా ప్రాంతంలో ఉన్న క్రూడ్ ఆయిల్ పై ఆధిపత్యం కోసం తమకు అనుకూలంగా,యూదు జాత్యహంకార ఇజ్రాయిల్ దేశాన్ని 1948 సంవత్సరంలో సృష్టించి నేటికీ గల్ఫ్ ప్రాంతంలో ఉన్న దేశాలపై ప్రత్యక్ష పరోక్ష దాడులను జరుపుతున్నదని వారు ఆరోపించారు. ఇజ్రాయిల్ ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను ఉల్లంఘిస్తూ ప్రపంచ న్యాయస్థానము యుద్ధాన్ని ఆపేయాలని కోరినప్పటికీ సంవత్సర కాలంగా పాలస్తీనా ప్రజలపై హత్యా కాండను చేస్తూ జీనో సైడ్ పాలస్తీనా జాతి నిర్మూలన దురాగాతాలను చేస్తున్నదని వారు విమర్శించారు.ఒక గాజా ప్రాంతంలోనే గాక నేడు ఇరాన్ లెబానన్ సిరియా ఇలాంటి దేశాలపై దాడులు చేస్తూ పాలస్తీనా శరణార్థులను మరియు ఆ దేశాల ప్రజలను కూడా చంపుతోందని వారన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం పాలస్తీనా ప్రజలకు వ్యతిరేకంగా జరుపుతున్న దురాక్రమణ మారణ కాండను వ్యతిరేకించాల్సింది పోయి ఇజ్రాయిల్ అమెరికాకు వత్తాసు పలుకుతున్నదని వారు విమర్శించారు. ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా ఐక్య ప్రజా ఉద్యమాల ద్వారా పోరాడుదాం అని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నర్రా ప్రతాప్, గన్నారపు రమేష్, ఎలకంటి రాజేందర్,సుంచు జగదీష్,ఎండి బషీర్, సత్యనారాయణ, ఆరూరి కుమార్,పనాస ప్రసాద్,సంగి ఏలేందర్, దుర్గయ్య,ప్రసంగి, చిలువేరు సుస్మిత, హరిబాబు, ఎస్ కే పాషా,కంది రవి లతోపాటు ఆయా పార్టీల ప్రజాసంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న బతుకమ్మసంబురాలు



**తరంగాలుప్రతినిధిజఫర్గడ్ :** మండలంలోని గ్రామాలలో మహిళలు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నారు.మండల కేంద్రమైన జఫర్ గడ్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు తీరొక్క పూలతో రెండు అతి పెద్ద బతుకమ్మలను పేర్చి పుర వీధుల గుండా బతుకమ్మను ఊరేగింపుగా గాంధీ సెంటర్ లోని దుర్గామాత అమ్మవారి సన్నిధికి తీసుకవచ్చి ఆట-పాటలతో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం వైశ్య సంఘం హాలులో కొనసాగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జనగాం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుచూ మారుమూల మండలమైన జఫర్ గడ్ లో ఉన్న ఆర్యవైశ్యులుకలసికట్టుగా ఇంత పెద్ద ఎత్తున బతుకమ్మ సంబురాలను గత కొన్నేళ్ళ నుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తూ రావడం అభినందనీయమని అన్నారు.అమెరికాలోని పలు రాష్ట్రాలు సైతం బతుకమ్మ పండుగకు అధికారిక గుర్తింపు నిచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు చిట్టిమళ్ళ కృష్ణమూర్తి,రేవూరి రమేష్ , గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గందెసోమన్న,అంచూరి యుగంధర్ ,బోనగిరి శ్రవణ్ కుమార్ ,పాలకుర్తి రాజయ్య,గందె సీతారాములు,దాంశెట్టి సోమన్న,బజ్జూరి సుధీర్ , బజ్జూర్ సంతోష్ బెలిదె హరిశంకర్ ,అంచూరి కమల,దాంశెట్టి శ్రావ్య, అనూష, ఉమ,స్వాతి,శ్వేత, అనిత,అంబిక తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఆర్యవైశ్య సంఘంఅధ్యక్షున్ని సన్మానించినఆర్యవైశ్యులు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** ఆర్యవైశ్య సంఘం జనగాం జిల్లా అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ను మండల ఆర్యవైశ్య సంఘం, అనుబంధ సంఘాల నాయకులు,మహిళలు పెద్ద ఎత్తున సన్మానించారు.జఫర్ గడ్ లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహిళలు జరుపుకున్న బతుకమ్మ సంబురాల కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిథిగా రావడం జరిగింది.ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ ను,వాసవి వనిత జిల్లా అధ్యక్షురాలు పడకంటి వరూధునిని వైశ్య సంఘం నాయకులు పెద్ద ఎత్తున శాలువలు,మెమొంటోలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో చిట్టిమళ్ళ కృష్ణమూర్తి ,రేవూరి రమేష్ ,గందె సోమన్న,అంచూరి యుగంధర్ ,బోనగిరి శ్రవణ్ కుమార్ ,దాంశెట్టి సోమన్న,జజ్జూరి సుధీర్ ,పాలకుర్తి రాజయ్య,గందె సీతారాములు,ఇమ్మడి అశోక్ బజ్జూరి సంతోష్ ,బజ్జూరి మణికాంత్ ,బెలిదె హరిశంకర్ ,రాజ్ కుమార్ ,రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు




**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :** వర్ధన్నపేట ఎస్సై గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన భూక్యా చందర్ ను వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పోలీస్ స్టేషన్ కార్యక్రమంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఎస్సై కి శాలువాకప్పి సన్మానం చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ,జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్,బండౌతపురం మాజీ సర్పంచ్ మరుపట్ల అరుణ సాయికుమార్,ఇల్లంద కాంగ్రెస్ నాయకులు మైదం బుచ్చిమల్లు,గుంటి కుమార స్వామి,దీకొండ ఉపేందర్, మేరుగు రాజాలు, మెరుగు రమేష్,మెరుగు మహేష్, చిరుబోయిన సంపత్, బొక్కల గూడెం గ్రామస్తులు అడ్డగట్ట రాములు,మడత ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త తల్లి పాడె మోసిన సింగపూరం ఇమ్మానుయెల్ రాజ్



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం జఫర్ ఘడ్ మండలం వడ్డెగూడెం గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాబు తల్లి బొందవ్వ అంతిమయాత్రలో పాల్గొన్న స్టేషన్ ఘనపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి సింగపురం ఇందిర కుమారుడు సింగపురం ఇమ్మానుయల్ రాజ్ పాల్గొన్నారు.వారితో పాటు పాడెను శ్మశాన వాటిక వరకు మోసి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.అనంతరం ఐ తమ్మడపల్లి గ్రామానికి చెందిన జంగిలి వెంకటమ్మ మృతి చెందగా వారి కుటుం సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట గ్రామ శాఖ అధ్యక్షుడు బుల్లె పరుశు రాములు,మండల వైస్ ప్రెసిడెంట్ అంజాద్,సోషల్ మీడియా ఇన్చార్జి రాజు కుమార్,ఉపాధ్యక్షుడు గర్శాసి సదానందం, సీనియర్ నాయకులు రడపాక దానియేలు,మర్రి రమేష్,వంగ సమయ్య, బుల్లె రామరాజు,ఏడ్ల నర్సయ్య,జంగిలి శేఖర్, సీనియర్ నాయకులు మామిడి శీనయ్య, మర్రి రమేష్, శివరాజు యాదవ్,నక్క ప్రభాకర్, సింగపురం దయాకర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ శాంతి సేవ రత్న జాతీయ అవార్డు

-డాక్టర్ గుంటి పిచ్చయ్య






**తరంగాలు హుజూర్ నగర్ ప్రతినిధి** మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులోని సిటీ కల్చరల్ సెంటర్ ఏషియా హైదరాబాద్ నందు జరిగిన మహాత్మా గాంధీ 155 వ జయంతి మరియు ఇంటర్నేషనల్ టీచర్స్ డే లెజెండ్రీ యాక్టర్స్,సింగర్ ఎస్పీ బాలసుబ్రమణ్యం డెత్ యానివర్సరీ డే సందర్భంగా అబ్దుల్ కలాం కల్చరల్ ప్రోగ్రామ్స్ అవార్డు కార్యక్రమంలో మఠంపల్లి మండలం కు చెందిన కళా ప్రపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య కు మహాత్మా గాంధీ శాంతి సేవ రత్న జాతీయ అవార్డును మాజీ కేంద్ర సముద్రాల వేణుగోపాల చారి ప్రముఖ నిర్మాత సత్యనారాయణ చౌదరి నిర్వాహకులు డాక్టర్ గుంటి పిచ్చయ్యకు మహాత్మా గాంధీ శాంతి సేవ రత్న పురస్కారం తో పాటు ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో జస్టిస్ చౌదరి మరియు యముడు పాత్రలు ప్రదర్శించి పలువురుని అలరించారు ఈ కార్యక్రమంలో కవులు కళాకారులు ప్రముఖ రాజకీయవేత్తలు పారిశ్రామికవేత్తలు కళాకారులు పాల్గొన్నారు అవార్డు పొందడం పట్ల తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సదానందం ఉపాధ్యక్షులు పులి కృష్ణమూర్తి ధర్మవరం సత్యనారాయణ కంబాల శ్రీనివాస్ దొంతగాని సత్యనారాయణ పలువురు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కె చక్రవర్తి మాట్లాడుతూ డాక్టర్ గుంటి పిచ్చయ్య 15 సంవత్సరాల నుండి కళా రంగ సేవలు నీ కొనియాడారు .

# మాజీ ఎంపిపి కట్ల మనోజ్ రెడ్డిని పరామర్శించిన

-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి/జాఫర్గడ్:** జాఫర్గడ్ మాజీ ఎంపిపి కట్ల మనోజ్ రెడ్డి అనారోగ్యంతో హనుమకొండ సుబేదారి రోహిణి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు సోమవారం రోహిణి ఆసుపత్రికి వెళ్లి మనోజ్ రెడ్డి ని పరామర్శించి,మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎండి చోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుడిని పరామర్శించిన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తరంగాలు/నల్లబెల్లి:** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం కన్నారావుపేట గ్రామానికి చెందిన తండ రాంబాబు గౌడ్ ఇటీవల తాటి చెట్టు పై నుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ వరంగల్ ఎంజిఎం లో చికిత్స పొందుతున్న రాంబాబు గౌడ్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గాయపడిన రాంబాబు గౌడ్ కు సంబందించిన వివరాలు ఆబకారి శాఖ,బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు గత ప్రభుత్వంలో తాటి చెట్ల పై నుంచి పడి గాయపడిన, శాశ్వత వికలాంగులైన, చనిపోయిన వారికీ 7 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లస్కర్ గూడ బహిరంగ సభ లో గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు చెల్లిస్తామనడం హర్షనీయమన్నారు.నిరుపేద గీత కార్మికుడైనా రాంబాబు గౌడ్ కు వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 15 వేల రూపాయలు బీసీ కార్పొరేషన్ నుండి చెల్లించి ఆదుకోవాలని, గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా ఇచ్చే కాటమయ్య రక్షణ కవచాలు ఉచితంగా అందరికి ఇవ్వాలని,గీత కార్పొరేషన్ కు వెంటనే చైర్మన్ ను నియమించాలని,కార్పొరేషన్ కు నిర్వహణ కోసం 500 కోట్లు బడ్జెట్ కేటాయించాలని ప్రభుత్వాన్ని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్,బొల్లోని పల్లి గౌడ సంఘం మాజీ అధ్యక్షులు జక్కి రాములు గౌడ్,బత్తిని అశోక్ గౌడ్,పూజరి రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేకి వినతిపత్రం అందచేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఉన్నటువంటి బిర్జు పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా ఉందని దాన్ని తొలగించాలని మరియు వివిధ ప్రాంతాల నుంచి యాదగిరిగుట్టకు వచ్చే బస్సులు పట్టణంలో గల బస్ స్టేషన్ లోపలికి వెళ్లి ప్రయాణికులను మరియు భక్తులను దించి అక్కడి నుండే ఎక్కించుకోవాలని రోడ్డుపైన దించవద్దని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, బండి జంగమ్మ, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఫేరబోయిన పెంటయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వీరబోయిన బంగారి, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, మండల కౌన్సిల్ సభ్యులు నమిల సంజీవ, ర్యాకలమహేష్, తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధులకు అండగా ఏ జే ఆర్ ఫౌండేషన్

**-ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత వెలిమినేటి జంగారెడ్డి సహకారంతో**





**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పైల్వాన్ పురం గ్రామంలో సోమవారం పైల్వాన్ పురం గ్రామానికి చెందిన ప్రముఖపారిశ్రామికవేత్త ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో గ్రామంలోని తొమ్మిది మంది వయో వృద్ధులకు ప్రతి నెల 25 కేజీల బియ్యం నెలకు సరిపడా కిరాణం సామాగ్రిని గత సంవత్సర కాలంగా ఏజేఆర్ ఫౌండేషన్ సహకారంతో అందజేయడం జరుగుతుంది. గంగదారి బిక్షపతి, ఎరుకలి ఎల్లమ్మ, బండారి మీనమ్మ, గంగాధరి ఇస్తారి, దుబ్బ పాపమ్మ, గంగాధరి నర్సమ్మ, రేపాక కమలమ్మ, పాల్వంచ మల్లమ్మ, దొడ్డి నరసమ్మ తదితర వృద్ధులకు ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం రోజు పల్లెర్ల, కూరెళ్ల, పుల్లాయగూడెం గ్రామాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. నరేంద్ర మోడీ చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ సభ్యత్వ నమోదు వివిధ గ్రామ ప్రజలతో చేయించడం జరిగింది. దేశంలోనే ఆదరణ కలిగిన పార్టీ బిజెపి ప్రపంచ దేశాలు నరేంద్ర మోడీని అభినందిస్తున్నాయి. భారతీయ జనతా పార్టీ లక్ష్యం అంత్యోదయ లక్ష్యం చిట్టచివరిన పేదలకు సంక్షేమ పథకాలు అందజేసి పేదలను అభివృద్ధి పథంలోకి తీసుకురావడం లక్ష్యం. బిజెపి చేసే సంక్షేమ పథకాలు చూసి గ్రామాలలో ప్రజలు స్వచ్ఛందంగా ఆన్లైన్ సభ్యత్వం తీసుకుంటున్నందుకు ముందుకు వస్తున్న ప్రజలకు అభినందనలు తెలుపుతున్నాను. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు బొట్టు అబ్బయ్య జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలి ఇంద్రారెడ్డి ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు సూదగాని శ్రీహరి గౌడ్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడి సాగర్ మహిళా మోర్చా జిల్లా నాయకులు గుర్రం చైతన్య భూతు అధ్యక్షులు లోడి వెంకటయ్య లోడి రవితేజ అంజయ్య వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలి






**-వరంగల్ నగరంలో చేపల మార్కెట్లను నిర్మించాలి...**
**-జిడబ్ల్యుఎంసి కార్యాలయం ముందు టిఎంకెఎంకేఎస్ ధర్నా, కమిషనర్ కు వినతి.**


**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం (టిఎంకెఎంకేఎస్) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ లో చేపల మార్కెట్ లను నిర్మించాలని కోరుతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు ధర్న నిర్వహించారు. అనంతరం కమిషనర్ కు చేపల మార్కెట్ల విషయం తో పాటు మత్స్య కారుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యలను పరిశీలించి పరిష్కారిస్తానని మత్స్యకారులకు హామీఇచ్చారు. అనంతరం టిఎంకెఎంకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ వరంగల్ మహానగరంలో ప్రధానంగా హనుమకొండలోని కాజిపేట బాపూజినగర్, ఫాతిమా సెంటర్, వడ్డెపల్లి చర్చి, తిరుమల జంక్షన్, అంబేద్కర్ భవన్, ఓల్డ్ బస్‌డిపో, కుమార్‌పల్లి, పెగడపల్లి డబ్బాలు, హసన్‌పర్తి చెరువుకట్ట, వరంగల్ అండర్‌టిడ్డి, కాశిబుగ్గ, దేశాయిపేట తదితర చేపల అడ్డాలలో అనేక ఏండ్లుగా చేపలు అమ్ముకుంటూ వందలాది మత్స్యకార కుటుంబాలు జీవిస్తున్నాయన్నారు. చేపల అమ్మకమే ప్రధాన జీవనాధారంగా జీవిస్తున్న మత్స్య కారులు, మహిళలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్ల వెంబడి, ఫుట్‌పాత్‌లపై మండుటెండల్లో, వర్షంలో, చలిలో, కనీస మౌళిక వసతులైన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు లేకపోయినా,అనేక బెదిరింపులకు గురౌతూ పొట్టకూటి కోసం నానా యాతన పడుతూ మార్కెట్ సౌకర్యం లేక రోడ్డుపై చేపలు అమ్ముకుంటూ జీవిస్తున్నారన్నారు.ఎక్కడైతే మత్స్య కార్మికులు చేపలు అమ్ముకుంటున్నారో అక్కడే చేపల మార్కెట్లు నిర్మించి, మౌలిక వసతులు కల్పించాలని గొడుగు వెంకట్ డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణి చేయడంతోనే మత్స్యకారుల అభివృద్ధి జరగదు.ఉత్పత్తి అయిన చేపలను అమ్ముకోవడానికి మార్కెట్ సౌకర్యం కూడ కల్పించాలి. మార్కెట్ సౌకర్యం లేకపోవడం వలన మత్స్యకారులు మళ్లీ దళారులను ఆశ్రయించి దోపిడికి గురౌతున్నారు.వ్యవసాయ మార్కెట్స్ లాగే చేపల హోల్‌సేల్ మార్కెట్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 2వ అతిపెద్ద నగరమైన వరంగల్ మహానగరం (వరంగల్, హనుమకొండ, కాజిపేట) ఈ మహానగరంలో 10 ఎకరాల స్థలం కేటాయించి రూ.50 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన హోల్‌సేల్ చేపల ఎక్స్‌పోర్టు మార్కెట్‌ను నిర్మించాలన్నారు. ఫలితంగా మత్స్యకారులకు,ఇతర ప్రజలకు ఉపాధి,రాష్ట్ర,దేశ వ్యాపితంగా మత్స్య సంపదను ఎక్స్‌పోర్టు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మిక సంఘం (టిఎంకెఎంకేఎస్)జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ ముదిరాజ్,జిల్లా ఉపాధ్యక్షులు జె. దుర్గయ్య,పిట్టల రవి,జిల్లా కమిటీ సభ్యులు పిట్టల శ్రీలత, మమత, పాలు వనమ్మ, జల్లి వనమ్మ, ధనలక్ష్మి,బండి స్వప్న తదితరులు పాల్గొన్నారు.


# ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన సామాజిక కార్యకర్త

**-పత్రికా విలేకరులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళుమంజూరు చేయాలి**
**-మణుగూరు మున్సిపాలిటీని పంచాయతీగా మార్చాలి**



**పినపాక/తరంగాలు**
ప్రజా సమస్యలపై సామాజిక కార్యకర్త, లాయర్ కర్నె రవి సోమవారం గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా మణుగూరు మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా వాణి కార్యక్రమంలో మణుగూరు మండలంలోని సింగరేణి పాఠశాల నాణ్యమైన సీబీఎస్ఈ విద్యను ప్రవేశపెట్టే విధంగా కృషి చేయాలని దిని వల్ల చాలా మంది పేద పిల్లలు భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. ఇది మణుగూరు ప్రాంత విద్యార్థులకు గణనీయమైన ప్రయోజనం చేకూరుస్తుందని, ఈ ప్రాంత పిల్లలు ఉత్తమమైన విద్యను పొందేలా చేయడానికి మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయులను విద్యా సౌకర్యాలను అప్గ్రేడ్ చేయాలని మీరు చొరవ తీసుకోవాలని కోరారు.అదే విధంగా మణుగూరు ప్రాంతంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ల అంకితభావం, సేవ అభినందనీయమని అన్నారు. మీడియా సిబ్బందికి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద వారి విలువైన సహకారాన్ని గుర్తించి, ఇంటి స్థలం పట్టాలు మంజూరూ చేయలసిందిగా విజ్ఞప్తి చేశారు. స్థానిక పాలన నిర్ణయాధికారంలో ప్రజల భాగస్వామ్యం ఎక్కువగా ఉండేలా మణుగూరు మున్సిపాలిటీని గ్రామ పంచాయతీగా మార్చాలని మార్చడం వల్ల పేద ప్రజలకు వంద రోజులు పని అందుతుందని సామాజిక కార్యకర్త కర్నె రవి డిమాండ్ చేశారు. ఇది సంగంతో మరింతగా ప్రత్యక్షంగా నిమగ్నం అవ్వడానికి స్థానిక సమస్యలను మరింతగా ప్రభావంతంగా పరిష్కరించేందుకు అనుమతిస్తుందని అన్నారు. సింగరేణి, ప్రైవేట్ ఓవి కంపెనీలలో మణుగూరుకు చెందిన యువతనే భాగస్వాములు చేయాలని కోరారు. మణుగూరు పట్టణంలో నిరుద్యోగ సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకించి సింగరేణి, ఓబీ





కంపెనీలలో అవుట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మణుగూరు మండలంలో గల భద్రాద్రి పవర్ ప్లాంట్ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో స్థానిక యువతకే ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతూ జాయింట్ కలెక్టర్ కు లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని అందజేశారు.

# మొగిలిపాకలో వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**-సిపిఎం డిమాండ్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ ను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి జిల్లా నాయకులు మామిడి వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.ఆదివారం రాత్రి మొగిలిపాక గ్రామంలో మొగిలి పాక గోపాల్ అధ్యక్షతన జరిగిన సిపిఎం13 వ శాఖ మహాసభలో వారు మాట్లాడుతూ మొగిలి పాక గ్రామంలో వెటర్నరీ హాస్పిటల్ అందుబాటులో లేక రైతులు తీవ్రంగా ఇబ్బందిపడుతున్నారని పశువులతోపాటు గొర్రెల మేకలకు వివిధ రకాల వ్యాధులు ఇబ్బందులు వచ్చినప్పుడు వెటర్నరీ డాక్టర్ అందుబాటులో లేక ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వం వెంటనే వెటర్నరీ హాస్పిటల్ ఏర్పాటు చేసి డాక్టర్ను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో ఇంగ్లీష్ మీడియం పాఠశాలను ప్రవేశపెట్టి పాఠశాలమూతపడకుండా కాపాడాలని పేద విద్యార్థులకు ప్రభుత్వ విద్య అందుబాటులో ఉండే విధంగా చూడాలని డిమాండ్



చేశారు. వెల్వర్తిప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు అనుసంధానంగా మొగిలిపాకలో సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని గ్రామంలోని పేదలందరికీ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని అర్హులుగా ఉండి రేషన్ కార్డులు పెన్షన్లు లేని పేదలందరికీ రేషన్ కార్డులు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యదర్శిగా గుండెపురి నరసింహను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ సహాయ కార్యదర్శి సంగి శ్రీనివాస్ నాయకులు మొగిలిపాక జంగయ్య, మర్ల నరసింహ,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ భూక్యా చందర్ ను సన్మానించిన వర్ధన్నపేట పట్టణ బీఆర్ఎస్ నాయకులు




**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

వర్ధన్నపేట నూతన ఎస్సై గా పదవి భాద్యతలు చేపట్టిన భూక్యా చందర్ ని వర్ధన్నపేట పట్టణ బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సత్కారించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల రవికుమార్,అంబేద్కర్ సంఘం సీనియర్ నాయకులు కొండేటి మహేందర్, ఇల్లంద మాజీ గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బొచ్చు యాదగిరి యాదవ్, బీ ఆర్ ఎస్ రైతు సమన్వయ సమితి కన్వినర్ కందుగుల నరసయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్ అధ్యక్షులు బీ ఆర్ ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు కంజర్ల మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పూరె వారి డోలారోహణ మహోత్సవం

–చిరంజీవిని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ వాసవి భవాన్ లో పూరె రాము, ప్రశాంతి దంపతుల కుమారుని డోలారోహణ మహొత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, చిరంజీవి ని ఆశీర్వదించి, కుటుంబానికి శుభాకాంక్షలు అందించారు. "బాలుడికి దైవ ఆశీస్సులు కలిగేలా, ఆయుష్షు సంపద కలిగి కుటుంబానికి అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సాదేఖాబేగం ఖాదర్, కీసరి ప్రసాద్, డీజే వెంకట్, టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు, పాల్గొన్నారు.


## కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వరికెల.



**తరంగాలు/ నడికూడ**

రైతు భరోసా 15000 రూపాయలు, ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య కు వినతి పత్రం ఇచ్చిన రైతు రక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు మరియు జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్, ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని, రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఆలోచించి తక్షణమే రుణమాఫీ చేసి, రైతు భరోసా అందజేయాలని కోరారు.

## కొలనుపాకలోని వడ్డెర మఠం నక్క నారాయణేశ్వర గుడి అభివృద్ధి



వడ్డెర సంఘం ఆధ్వర్యంలో గుడి అభివృద్ధి యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని వడ్డెర మఠం నక్క నారాయణేశ్వర స్వామి గుడిని తెలంగాణ వడ్డెర సంఘం ఆధ్వర్యంలో అక్టోబరు 14న అభివృద్ధి మరియు నిర్మాణం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వడ్డెరలకు తెలిసే విధంగా సదస్సును నిర్వహించడం జరుగుతుంది. కొలనుపాక గ్రామంలో ఉన్న 22 మఠాలకు గాను 21 మఠాలు అభివృద్ధిలోకి వచ్చాయి.మన వడ్డెర మఠం మాత్రం మరుగున పడిపోయింది. మనకంటూ ఒక మఠం ఉందని దానిని అభివృద్ధి చేసుకొని వడ్డెర ఐక్యతను చాటుకోవడానికి ఒక మంచి అవకాశం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక వడ్డెర బిడ్డ మన యొక్క మఠాన్ని బాధ్యతగా తీసుకొని తమ వంతు సహాయ సహకారాలు మఠానికి అందించి అభివృద్ధి చేసుకుందాం. రండి కదలి రండి వడ్డెర మఠం నక్క నారాయణేశ్వర స్వామి గుడిని అభివృద్ధిలోకి తీసుకొద్దాం.

## డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి మెమోరండం అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని, మెస్ బిల్లులను పెంచాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి .ఆర్టీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య డిప్యూటి సీఎం బట్టి విక్రమార్కకి మెమోరండం అందజేశారు. ప్రభుత్వ హాస్టల్స్ లో మెస్ బిల్లులను పెంచాలని కోరుతూ అదేవిధంగా ఆలేరు నియోజకవర్గంలో ఎస్సి,ఎస్టీ పేద విద్యార్థులు ఉన్న నేపథ్యంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాటశాలల్లో ఆలేరు నియోజకవర్గానికి కూడా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్కకి మంత్రులతో కలసి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మెమోరండం అందజేశారు.

# సంక్షేమ శాఖల వసతి గృహాలకు సంబంధించి నివేదికలు సమర్పించాలి

–సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపన కు ఏర్పాట్లు చేయాలి
–అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

మంగళవారం ఉపముఖ్యమంత్రి సమీక్ష కు, ఈనెల 11న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాల శంఖుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ తో కలిసి,ఎస్సి,ఎస్టీ, బిసి,మైనారిటీ సంక్షేమ అధికారులతో ఉపముఖ్యమంత్రి సమీక్షపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం ఉపముఖ్యమంత్రి సంక్షేమ వసతి గృహాల నిర్వహణపై సమీక్ష నిర్వహించనున్నారని, నివేదికలు సిద్ధంచేసి సమర్పించాలని అన్నారు.అన్ని సంక్షేమ శాఖలకు సంబంధించి ఒకే ఫార్మాట్ లో నివేదిక ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఎన్ని వసతి గృహాలు ఉన్నవి,ఏ ఏ ప్రదేశాల్లో ఉన్నవి,స్వంత భవనమా,అద్దె భవనామా, సమస్యలు సంగ్రహంగా పొందుపర్చుతూ నివేదికలు సిద్ధం చేయాలన్నారు.ఈ నెల 9న డిఎస్సి ఉద్యోగ నియామకపత్రాలను హైదరాబాద్ లో సీఎం చేతుల మీదుగా అందుకోవడానికి జిల్లా నుండి ఎంపికయిన వారిని హైదరాబాద్ తీసుకొని వెళ్లుటకు బస్సుల ఏర్పాటుకు కార్యాచరణ చేయాలన్నారు. 500 మందికి పైగా ఎంపికయిన వారు జిల్లా నుండి ఉన్నందున తదనుగునంగా బస్సుల ఏర్పాటు ఉండాలన్నారు.ఈ నెల 11న జిల్లాలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ శంఖుస్థాపనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల నుండి విద్యార్థుల సమీకరణ చేయాలని,విద్యార్థులు యూనిఫామ్ లో హాజరయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల్లో పాఠశాలకు సంబంధించి వివరాలతో చక్కటి ఫ్లెక్సీ తయారుచేసి ప్రదర్శించాలన్నారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాల కు సంబంధించి సదుపాయాలు, ఉపాధ్యాయులు, మెరుగైన విద్య, సౌకర్యాల గురించి విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటుచేసి, చర్చ జరగాలన్నారు. దళితబంధు గ్రౌండింగ్ యూనిట్లలో దారిమళ్ళిన యూనిట్ల విషయమై తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలన్నారు. దారిమళ్లిన యూనిట్ వివరాలు, లబ్దిదారుడు, యూనిట్ ఇప్పుడున్న వారి వివరాలు, తీసుకున్న చర్యలపై నివేదిక సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రేష్ఠ,జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి/ఇంచార్జ్ మైనారిటీ సంక్షేమ అధికారి సత్యనారాయణ,జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి,జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ.శ్రీనివాస్, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాతకు ప్రత్యేక పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో దుర్గా మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొన్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రాజపేట మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, యూత్ అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సందీల భాస్కర్, ఉప్పలయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాయంపేట సబ్ మార్కెట్ ను పరిశీలించిన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం



**తరంగాలు/ శాయంపేట**

నూతనంగా ఎన్నికైన పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి ఆధ్వర్యంలో వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ బుజ్జన్న మరియు డైరెక్టర్లు దాసరి బిక్షపతి, బుడిమే రాజయ్య, ఎండి రజాక్, వైద్యుల వెంకట రాజిరెడ్డి, శానం కుమారస్వామి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శిలు కలిసి శాయంపేటలోని సబ్ మార్కెట్ ను సందర్శించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శాయంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వానరం పై విషప్రయోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టారం కూడలి వద్ద గల లారీ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద పదుల సంఖ్యలో వానరాలు అనుమానాస్పద స్థితిలో ముత్యువాత పడ్డాయి. మరణించిన వానరాల ను లారీ ఆఫీస్ లో పనిచేసే సైదులు అనే వ్యక్తి గుట్టుచప్పుడు కాకుండా పూడ్చిపెట్టాడు.కిస్టారం గ్రామ పంచాయతీ సిబ్బంది సైతం విషయం బయటకు రాకుండా పరిసరాలను శుభ్రపరిచారు. విషయం తెలిసి బీజేపీ నాయకులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.చుట్టుపక్కల ప్రాంతాల్లో విగతజీవులుగా పడివున్న వానరాలు చూసి చలించిపోయారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు మాట్లాడుతూ ఇంతపెద్ద సంఖ్యలో వానరాలు విషప్రయోగం జరగటం చాలా నీచమైన హేయమైన చర్య అని. ఇప్పటికే విషాహారం వందల సంఖ్యలో వానరాలు తిన్నాయి అని వెంటనే ఆయకోతులకు విరుగుడు మందులు వేయాలని వెటర్నరీ డిపార్ట్మెంట్ ను డిమాండ్ చేశారు. సంఘటనా స్థలం నుంచే జిల్లా అటవీ అధికారితో ఫోన్ ద్వారా సమాచారం తెలిపారు.దీనికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సత్తుపల్లి పీఏస్ లో పిర్యాదు చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిత్రా,నియోజకవర్గ కన్వీనర్ భస్కర్ని వీరం రాజు,మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఆచంట నాగస్వామి,మందా శివా,మెరుగు శేషగిరి రావు,గణేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎక్సైజ్ పోలీసుల బతుకమ్మ వేడుకలు

### -సే నో డ్రగ్స్ ప్లకార్డులతో వినూత్న బతుకమ్మలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
బతుకమ్మ ఆడడం అందరూ మహిళలు చేస్తారు.. బతుకమ్మ పండుగ అంటే తొమ్మిది రోజులపాటు మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి,ఆటలు ఆడి పాటలు పాడుతారు.కానీ ఖమ్మంలో.. ఎక్సైజ్ మహిళా పోలీసులు వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడారు.అందరిలాగానే బతుకమ్మను ఎక్సైజ్ మహిళా పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ ప్రజలకు పలు సందేశాలను.. అందిస్తూ బతుకమ్మను ఆడడం కొసమెరుపు.సే నో డ్రగ్స్ అంటూ పూలతో కూడా 1098, డయల్ నెంబర్ కు 24/7 పూలతో డెకరేట్ చేసి బతుకమ్మ ఆడడం కోసం మెరుపు. బతుకమ్మ ఆటలో మహిళా కానిస్టేబుల్స్,మహిళా ఎక్సైజ్ సిబ్బంది వినోద్ నగర్ రీతిలో బతుకమ్మ ఆడడం పట్ల డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి,అసిస్టెంట్ కమిషనర్ గణేష్ లు అభినందించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బీసీలకు అవకాశం కల్పించాలి

### -జాజుల లింగంగౌడ్





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీలకు అవకాశం కల్పించాలని కోరుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి నేటి వరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా 55 శాతానికి పైగా ఉన్న బీసీలకు అవకాశం రాలేదని ఈ దపా జనరల్ మహిళకు రిజర్వ్ అయినందున బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.గతంలో రెండుసార్లు జనరల్ స్థానాల్లో అగ్రకులాల వారికి అవకాశం కల్పించడం జరిగిందని.అంతేకాకుండా ఎస్సీలకు ఒకసారి ఎస్టీలకు ఒకసారి అవకాశం కల్పించారు గనుక ఈసారి జనరల్ మహిళలకు కేటాయించినందున జనరల్ మహిళ స్థానంలో బీసీలకు అవకాశం కల్పించి సామాజిక న్యాయం పాటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# రెండు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గవ్వల ఐలయ్య చనిపోయారు. వారికీ బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కింద చనిపోయిన వారి కుటుంబానికి 2లక్షలు రూపాయల చెక్కు అందజేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.గుండాల మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో గవ్వల ఐలయ్య చనిపోయారు వారికీ బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ కింద చనిపోయిన వారి కుటుంబానికి 2లక్షలు రూపాయల చెక్కు అందజేసిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బండారు సంధ్య శ్రీనివాస్, మండల రైతు కోఆర్డినేటర్ గడ్డమీద పాండారి గౌడ్, బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మేడ రామచంద్రు, సుద్దాల గ్రామ శాఖ అధ్యక్షుడు కొండపల్లి మౌలాల్, మందుల రాజు, పబ్బ రమేష్, చుక్కల లింగయ్య, గణపురం అన్నపూర్ణ, పార్టీ నాయకులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరితమైన వాఖ్యలతో ప్రజలను మోసం చేసి కాంగ్రెసు అధికారంలోకి వచ్చింది

### -బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్( ఎం) మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు వరకు కాళేశ్వరం కూలిపోయింది అంటూ దుష్ప్రచారం చేసి ప్రజలను మోసపూరితమైన వ్యాఖ్యలతో మోసం చేసి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి నేడు గంధ మల్ల రిజర్వాయర్కు మా నాయకుడు నీళ్లు తెచ్చారని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం . కాళేశ్వరం కూలిపోయింది లక్ష కోట్ల అవినీతి జరిగింది అని నోటికొచ్చిన అబద్దాలు ప్రచారం చేసిన మీరు నేడు అదే విధానాన్ని అనుసరించడం హేయం కాళేశ్వరం కూలీపోయిందన్నారు. ఇప్పుడు అదే కాళేశ్వరం ద్వారా నీరు కొండపోచమ్మకి వస్తున్నాయి. అక్కడి నుండి గంధమల్లకు వస్తున్నాయి. ఈ విషయాలేవీ రైతులకు చెప్పకుండా మీ వక్ర బుద్ధిని మరోసారి చూపిస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు నిజాలు చెప్పండి కేవలం కేసీఆర్ కాళేశ్వరం నిర్మించడం వల్లనే గంధమల్లకు నీరు వచ్చాయన్న విషయం చెప్పకపోవడం శోచనీయం, నిజం దాస్తే దగాదు, గంధ మల్ల, కొండపోచమ్మ రిజర్వాయర్లకు నీరు కాళేశ్వరం నుండి వస్తుందని చెప్పలేకపోవడం మీ కుట్టిలత్వానికి నిదర్శనం, ఇప్పటికే 6 గ్యారెంటీలు అటకెక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నిండా మోసం చేసిన మరో మోసపూరిత కుట్రతో ప్రజల ను మోసం చేస్తామంటే సహించేది లేదు.మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తన స్వంత డబ్బులతో మిగిలిన బునాధి గాని పనులను 90 శాతం పూర్తి చేసిందని తెలియ జేస్తున్నాము.ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ నిజాలు మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఎందుకంత ఉలిక్కి పడుతున్నారు. ఆయన వల్ల నాయకులుగా చెలామణి అవుతున్న ఇప్పటి కొందరు కాంగ్రెస్ నాయకులు ఆయనను విమర్శించే స్థాయి మీది కాదని తెలియజేస్తున్నా.అబద్దాల పునాదుల పైన రాక్షస పాలన కొనసాగిస్తూ రాష్ట్రాన్ని రావణ కాష్టం చేస్తున్న కాంగ్రెస్ దుష్ట పాలనను అంతం చేస్తూ మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి వస్తారని ఈ సందర్భంగా తెలియ జేస్తున్నాను. గంధ మల్ల ద్వారా ఏ విధంగా అయితే నీరు ఆలేరు వాగులోకి వదిలారో అదేవిధంగా బస్వాపూర్ ద్వారా రాయిగిర్ చెరువు నింపి బిక్కేరు వాగులోకి నీరు వదలాలని డిమాండ్ చేస్తున్నా. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం)మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, జిల్లా నాయకులు కోరే బిక్షపతి , ప్రధాన కార్యదర్శి పంజల వెంకటేష్, మామిడి శ్రీనివాస్ రెడ్డి, చుంచు నాగరాజు, కోరే వెంకన్న, నాతి స్వామి గౌడ్, నాతి రాజు,మల్లెల పర్వతాలు, పాశం ప్రభాకర్, సోలిపురం రామ్ రెడ్డి, మజ్జిగ రాంబాబు, నాగుల యాదగిరి,గజ్జల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

### -కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గౌడ్




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 18న కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి చేసుకున్న సందర్భంలో కల్లుగీత కార్మిక సంఘం పదేండ్ల ప్రయాణం పేరుతో నిర్వహిస్తున్న రాష్ట్ర సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి కల్లు గీత కార్మికులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు పిలుపునిచ్చారు. సోమవారం రోజున స్థానిక వైయస్సార్ ఫంక్షన్ హాల్ లో కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో పాల్గొన్న జయరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాడి 10 సంవత్సరంలు పూర్తి అయితున్న కల్లు గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు రాలేదని ప్రభుత్వాలు మారిన గీతన్నల తలరాతలు మార్త లెవని ప్రభుత్వాలు కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించకపోవడం కేటాయించిన నిధులు ఖర్చు చేయకపోవడం వల్ల గీత కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులు కేటాయించి వృత్తి రక్షణ కోసం గీత కార్మికుల యువత ఉపాధి అవకాశాలు మెరుగు కోసం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. గీత కార్మికులందరికీ మోటర్ బైక్ లు ఇవ్వాలని గీత కార్మికులు సహజ మరణం పొందిన ఎక్స్గ్రేషియా వచ్చే విధంగా గీతన్న బీమా పథకాన్ని అమలు చేయాలని ప్రతి గీత కార్మికుల కుటుంబానికి రెండు లక్షల రూపాయల సబ్సిడీ రుణం ఇవ్వాలని ఎక్స్గ్రేషియా పదిలక్షలకు పెంచాలని 18 డిమాండ్లతో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి అధిక సంఖ్యలో గీత కార్మికులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, గాజుల ఆంజనేయులు, బత్తిని బిక్షం, దూపటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు అంగన్వాడి టీచర్ మృతి

### -కుటుంబానికి న్యాయం కోరుతూ ఏఐటీయూసీ,సిఐటియు ఆందోళన



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కి అంగన్వాడి టీచర్ టి. అనూష ప్రమాదవశాత్తు నాగార్జునసాగర్ ఎడమ కాలువలో పడి మృతి చెందిన ఘటనపై న్యాయం చేయాలని ఏఐటీయూసీ మరియు సిఐటియు ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, రావులవారి గూడెం గ్రామానికి చెందిన అనూష అంగన్వాడి సెంటర్ లో ఇంచార్జిగా విధులు నిర్వహిస్తుండగా, ఈ నెల 5వ తేదీ బతుకమ్మ సంబరాల అనంతరం తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో సాగర్ కాలువలో ప్రమాదవశాత్తు పడి మృతి చెందినట్లు వివరించారు. అనూషకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, వారికి ఆర్థిక సహాయం అందించి, ఆమె కుమారులు చదువు కోసం అవసరమైన ఖర్చు ప్రభుత్వమే భరించాలని నాయకులు డిమాండ్ చేశారు. అదనంగా, ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు, ఎందుకంటే అనూష కుటుంబానికి ప్రధాన ఆధారంగా పనిచేస్తోంది, ఆమె మృతి తో ఆ కుటుంబం దిక్కు తోచని పరిస్థితుల్లో ఉంది.నాయకులు డిమాండ్ చేసిన ముఖ్య విషయాలలో ఒకటి, ఆ కుటుంబానికి 20 లక్షల రూపాయలు నష్టపరిహారం, మరియు ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎండి సయ్యద్, సిఐటియు నాయకులు మల్లు గౌతమ్ రెడ్డి, ఏఐటీయూసీ అంగన్వాడీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూచిత, బైరెడ్డి రాణి, సబితా, భవాని, సక్కు, వనజ, వజ్రమ్మ, సిద్దమ్మ, పార్వతి, రాధాబాయ్, అరుణ, ధనలక్ష్మి, మాధవి, అలివేలు, లక్ష్మీ, లలిత తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**-ఏఐవైఫ్ డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ మంద రవి**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐవైఫ్ డివై రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ మంద రవి అన్నారు. సోమవారం అఖిలభారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (ఏఐవైఫ్ డివై) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వరంగల్ జిల్లా డిఆర్ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు,నియామకాల పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాల కాలంలో నిరుద్యోగులకు మొండి చేయి చూపించిందని మండిపడ్డారు. ప్రతి నిరుద్యోగికి 3016 రూపాయలు నిరుద్యోగ భృతి కింద 1810 కోట్ల రూపాయలను విడుదల చేశామని గొప్పలు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం నిరుద్యోగులకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. 35 వేల ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం యువతకు ఆడి ఆశలు మిగిల్చిందని, నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నవంబర్ 2023 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించారు. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చదువుకున్న విద్యార్థులకు, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల్లో అనేక ప్రకటనలు చేసిన సందర్భంగా యువతీ, యువకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటిస్తామని నేటికి ఎనిమిది నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు ఉద్యోగాలను భర్తీ చేయలేదు గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ ప్రభుత్వం గారడి మాటలతో కాలయాపన చేస్తుందని,ఇప్పటికైనా నిరుద్యోగులను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించి, నిరుద్యోగులకు నెలకు 5000 రూపాయల నిరుద్యోగ భృతిని కల్పించాలన్నారు. అలా కల్పించని యెడల యువతి యువకులను కూడగట్టి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జక్కా అశోక్, ఎర్ర రాజు,కుడుము రంజిత్, జెట్టి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్లలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన బిజెపి నాయకులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన బిజెపి మండల నాయకులు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, జిల్లా ఫోక్ పర్సన్ బొబ్బల ఇంద్రారెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మెడిసాగర్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటయ్య, లోడి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు స్వీకరించిన నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ గుడిపాటి మధుసుధన్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల సంఘం( మదర్ డైరీ) చైర్మన్గా పదవి బాధ్యతలు స్వీకరించిన గుడిపాటి మధుసూదన్ రెడ్డికి ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి.

## కేసముద్రం మార్కెట్ కమిటీ బాధ్యతల స్వీకరణ.

**-చైర్మన్ గంట సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలయ్య,**





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. చైర్మన్ గా కల్వల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి సన్నిహితులు గంట సంజీవరెడ్డి, వైస్ చైర్మన్ గా మరిపెడ కు చెందిన పెద్ద బోయిన ఐలయ్య, డైరెక్టర్ లుగా సంకేపల్లి నారాయణరెడ్డి, చిదురాల వసంతరావు చింతకుంట్ల యాదగిరి, మహమ్మద్ ఆయూబ్ ఖాన్, ఆవుల శ్రీనివాస్, కాకి విజయ, కొట్టం రాము, గుగులోత్ వీరన్న, ఓలం రమేష్ తదితరులు తమ బాధ్యతల్ని స్వీకరించారు. మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి అమరలింగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లం నాగేశ్వరరావు, ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కూరెల్లి సతీష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రావుల మురళి, పిసిసి సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు కలిగిన కేసముద్రం అభివృద్ధికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లను పలువురు నాయకులు, మార్కెట్ సిబ్బంది, దడువాయిలు, వివిధ పార్టీల నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## జీవి షాపింగ్ మాల్ నూతన ప్రారంభోత్సవం

**-ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం**






**పినపాక/తరంగాలు** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం అశోక్ నగర్ నందు నూతనంగా ప్రారంభించనున్న జీవి షాపింగ్ మాల్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి జీవి మాల్ ను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం జీవి మాల్ లోని రకరకాల డిజైన్స్ దుస్తులను వీక్షించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మణుగూరు పట్టణంలో జీవి మాల్ నీ ప్రారంభించిన జీవి మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు కి శు భాకాంక్షలు తెలియజేశారు. జీవిమాల్లో బట్టలు కొనుగోలు చేయాలంటే కొత్తగూడెం ఖమ్మం హైదరాబాద్ ఇలా అనేక ప్రాంతాలకు వెళ్ళవలసి ఉండేదని కానీ నేడు మన మణుగూరు పట్టణంలోనే జీవి మాల్ ఓపెన్ చేయడం వలన ప్రజలకు ఇతర జిల్లాలకు వెళ్లకుండా మణుగూరు పట్టణంలోనే క్వాలిటీతో దుస్తులు అందుబాటులో దొరుకుతాయని జీవి మాల్ సంస్థకు అన్ని విధాలుగా సాయ సహకారాలు అందిస్తామని తెలియజేసి మణుగూరు మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేసిన లిపినపాక నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీపాయం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినకి నవీన్ , దోసపాటి వెంకటేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో శ్రీ వివేక వర్ధిని విద్యార్థుల ప్రతిభ



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** తెలంగాణ ఫ్లైబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుండి 6వ తేదీ వరకు హన్మకొండ జిల్లా పెంబర్తి లో జరిగిన జాతీయస్థాయి ఫ్లైబాల్ పోటీలలో శ్రీ వివేకవర్ధిని విద్యార్థులు సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బాలుర జట్టు తరఫున పాఠశాల విద్యార్థులు జీ.ఆదర్శ్, పి.అయ్యప్ప, యస్.యశ్వంత్, ఎం.అజయ్ లు పాల్గొని జాతీయస్థాయిలో ప్రథమ స్థానం, రాష్ట్ర బాలికల జట్టుకు పాఠశాలకు చెందిన జి.మంజుల సారథ్యం వహించడమే కాకుండా విద్యార్థినులు జి.ఐశ్వర్య, వి.సింధు, జె.రాజేశ్వరిలు పాల్గొని జాతీయస్థాయిలో తృతీయ స్థానం పొందినట్లు యాకాంతం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో విద్యార్థులను మరియు పిఈటి డెక్క లక్ష్మీనారాయణ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిర్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ నవరాత్రుల వేడుకలు

**-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ కు సన్మానము**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ శాంతినగర్ లో శ్రీ కనకదుర్గమ్మ గుడి వద్ద నవరాత్రుల సందర్భంగా ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వంగాల నిరంజన్ రెడ్డి, పొదిల వెంకన్న, ఖాదర్, కొమ్మన పట్టాభిరామ్, పగిడిమర్రి నాగేందర్, సముద్రాల వినయ్, కోల నాగరాజు, వేముల దుర్గారావు, బంటు వంశీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, "శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దయతో మిర్యాలగూడ పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. అమ్మవారి ఆశీస్సులతో ఈ పట్టణం అభివృద్ధి చెందాలని నా ఆకాంక్ష" అని చెప్పారు.

# ఇజ్రాయిల్ దాడులను ఆపాలి

**-నల్లగొండ జిల్లా ఎంసిపిఐయు సంఘీభావ ప్రదర్శనలు**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ వామపక్ష పార్టీల పిలుపుమేరకు నల్లగొండ జిల్లా ఎంసిపిఐయు కమిటీ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దాడులను ఆపాలని, పాలస్తీనా ప్రజలకు మద్దతుగా సంఘీభావం ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొని, ఇజ్రాయిల్ దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మట్టయ్య, జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి మాట్లాడుతూ, అమెరికా ఇజ్రాయిల్‌కు ఆయుధాల సరఫరాను వెంటనే నిలిపివేయాలని, పాలస్తీనా ప్రజలపై జరుగుతున్న హింసను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా ప్రజలు ఇజ్రాయిల్ దాడులతో అనేక కష్టాలు పడుతున్నారు. యుద్ధం ప్రారంభమైన అక్టోబర్ 7, 2023 నుంచి ఇప్పటి వరకు వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు, అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచదేశాలు ఈ దాడులను ఖండిస్తూ, శాంతిని కోరుతున్నప్పటికీ, అమెరికా తన స్వార్థ ప్రయోజనాల కోసం ఇజ్రాయిల్‌కు ఆయుధాలు సరఫరా చేస్తూ, మానవత్వాన్ని పణంగా పెడుతుందని మట్టయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు నాయకులు కిరణ్ ఇమ్మానియేల్, భారత్, వినయ్, రాజయ్య, హరీష్, మురళి, సందీప్ పాల్గొన్నారు.

# 100శాతం చేప పిల్లల సబ్సిడీతో "మత్స్యకార్మికులకు ఆర్థిక భరోసా"





-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి...


తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్

100శాతం చేప పిల్లల సబ్సిడీతో మత్స్యకార్మికులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఘనపూర్,జఫర్గడ్ రిజర్వాయర్లలో అన్న బోయిన బిక్షపతి,మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గంగమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు చేసి చేప పిల్లలను విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్యకార్మికులకు ఆర్థిక భరోసా కల్పించడంతో ఉపాధి అవకాశాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వం 100శాతం సబ్సిడీతో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.తాను నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దేవాదుల ప్రాజెక్ట్ రూపకల్పన చేసినట్లు వెల్లడించారు.దేవాదుల ప్రాజెక్ట్ ద్వారానే స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రెండు పంటలకు నీరు అందడంతో పాటు ముదిరాజ్ లకు, బెస్త వారికీ జీవనోపాధి లభిస్తుందని అన్నారు. ఒక్క స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోనే రాజవరం, ఘనపూర్, అశ్వరావుపల్లి, ధర్మసాగర్, నవాబ్ పేట, నష్కల్, జఫర్గడ్ రిజర్వాయర్ లు ఉన్నాయని తెలిపారు.మత్స్యకారులకు మత్స్య సొసైటీల ద్వారా ఉచిత చేప పిల్లలు అందించడమే కాదు 5లక్షల ప్రమాద భీమాను సైతం ప్రభుత్వం పూర్తి ఉచితంగా కల్పిస్తుందని వివరించారు. గతంలో చేపలు తిందామంటే దొరికేవి కావని కానీ ఇప్పుడు ఏ ఊరికి వెళ్లినా చేపలు లభిస్తున్నాయని అన్నారు. మత్స్య శాఖ అధికారులు వీలైనంత తొందరగా జులై, ఆగస్టు మాసలలోనే చేప పిల్లల పంపిణీ చేయాలని అలాగే నాణ్యమైన చేప పిల్లలను అందించాలని సూచించారు. ఘనపూర్ లో త్వరలోనే ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చెపట్టబోతున్నట్లు త్వరలోనే డిజైన్ తయారు చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.అలాగే మహిళా మత్స్య కార్మికులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మించనున్నట్లు హామీ ఇచ్చారు. అలాగే జఫర్గడ్ రిజర్వాయర్ ను త్వరలోనే ఆన్ లైన్ రిజర్వాయర్ గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ రిజర్వాయర్ అయితే 365 రోజులు నీటితో నిండుగా ఉంటుందని తెలిపారు. జఫర్గడ్ నుండి సూరారం వరకు డబుల్ రోడ్ నిర్మాణం చేపట్టబోతున్నట్లు తెలిపారు. జఫర్గడ్ మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 20నియోజకవర్గాలలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు కాబోతున్నాయిని తెలిపారు. అందులో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ఒకటని అన్నారు. స్టేషన్ ఘనపూర్ కి మంజూరు అయిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను జఫర్గడ్ లోనే ఏర్పాటు చేసుకోబోతున్నట్లు తెలిపారు. మీ అందరి సహకారంతో జఫర్గడ్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. ముదిరాజ్ లకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పెద్ద పీట వేస్తానని అలాగే ముదిరాజ్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మత్స్య కార్మికులు ఆర్థిక పరిపుష్టి సాధించాలనే రాష్ట్ర ప్రభుత్వం ఉచిత చేప పిల్లల పంపిణీ చేపట్టిందని అన్నారు. గత 10ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. గత పాలకులు తినడం, తాగడమే పనిగా పెట్టుకున్నారని ఏద్దేవా చేశారు. ఇప్పుడు ఎదో పొడిచేస్తామని పగటి కలలు కంటున్నారని అన్నారు. సిగ్గులేకుండా ఉప ఎన్నికలు వస్తాయని పడుకొని ఊహల్లో ఉంటున్నారని విమర్శించారు. సంక్రాంతికి వచ్చే బసవన్నల్లాగ డ్యాన్స్ లు వేస్తున్నారని అన్నారు. మత్స్య కారులకు అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. మత్స్యకారుల అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు మండల అధ్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాలు ఎల్లయ్య, మాజీ ఎంపీపీ సుదర్శన్ మాజీ జెడ్పిటిసి బేబీ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ రాజు జిల్లా నాయకులు రాజేష్ నాయక్, మాజీ సర్పంచులు ఎంపీటీసీలు డి ఎ ఎఫ్ అధికారి రానా ప్రతాప్,ఆర్డీవో వెంకన్న, మత్స్య శాఖ అధికారులు, మత్స్య సొసైటీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చండి మాత అవతారంలో అమ్మవారు

-ఘనంగా మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

-అన్న ప్రసాద వితరణ చేసిన మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్





తరంగాలు/ పరకాల

పరకాల పట్టణంలోని కనకదుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 5 వ రోజు చండి మాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రెగూరి విజయపాల్ రెడ్డి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు, నేటి అన్నదాత బండి రాజు(శివ వైన్స్) భక్తులకు అన్న ప్రసాద వితరణ(అన్నదానం) చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరిశెట్టి సాంబశివుడు, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్,కంచం రవితేజ,సత్యం, పింటు, దాసరి సాయి,రాకేష్,వర ప్రసాద్ ,శివప్రసాద్,మనోహర్,పప్పులు,మార్జోడు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:

ధరణి సూపర్ స్పెషలిస్ట్ హాస్పటల్ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ తండాలో ఉచిత వైద్యం శిబిరం క్యాంపు నిర్వహించడం జరిగింది.డాక్టర్ మోస్ట్ సీనియర్ దేవి రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది.గుండెకు సంబంధించిన సీనియర్ వైద్యులు డాక్టర్ బి.అశోక్ కుమార్(కార్డియాలజిస్ట్) ఈ.సీ.జీ.(టు.డి ఎకో) టాబ్లెట్స్ సబ్ స్టేషన్ తండాల్లో 100 మంది పైగా ఉచిత వైద్యం చేయించుకోవడం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బి.వీరన్న, జి.సురేష్, జి.నరేష్ జి.రాము, జి.నారి, వి.రాజా,వి.శ్రీకాంత్,జి.శరత్ రామ్, సుమన్ వీఆర్వో రవి,బిచ్చా రాజు,మోహన్,రమేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూజ్ ఆఫ్ కాల్ ను సద్వినియోగం చేసుకోవాలి



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:

కేసముద్రం మండల విద్యుత్ సరఫరా కి సంబంధించి ఫ్యూజ్ ఆఫ్ కాల్ మరియు విద్యుత్ సమస్యలను ఫ్యూజ్ ఆఫ్ కాల్ నెంబర్ 9491075114 కి ఫోన్ లో ఫిర్యాదు చేసి,నమోదు చేసుకోగలరని విద్యుత్ శాఖ ఏ డి ఈ ఎం.ఐలయ్య ఒక ప్రకటన లో తెలిపారు.అందుకు సంబంధించిన రిజిస్టర్ ను ఆఫీస్ లో పొందుపరిచారు.మరియు ఇదే ప్రకటనలో బి పి ఎల్ మీటర్లు కేవలం 938/- కి అందచేయడం అక్టోబర్ 31 వ తారీఖు వరకు పొడిగించిన కారణంగా మీటర్లు లేని వారు అందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోని గృహజ్యోతి స్కీమ్ లో అర్హులు కావాలని కోరారు.

## శరన్నవరాత్రులు సందర్భంగా కుంకుమార్చనలు చేసిన భక్తులు





తరంగాలు, ఆలేరు ఆర్సీ:

శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శరన్నవరాత్రుల మహెూత్సవములు సందర్భంగా సోమవారం రోజు అమ్మవారికి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం చైర్మన్ గుండెగాని అయిలయ్య గౌడ్-మణెమ్మ దంపతులు మరియు భక్తులు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి కుంకుమార్చనలు చేసినారు.మరియు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేసిన కనకదుర్గమ్మ ఆలయ చైర్మన్ ఏనుగు సుగంధిని-సురేందర్ రెడ్డి దంపతులు.అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మకూరు గ్రామ ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని అమ్మవారికి మొక్కుకున్నట్లు తెలిపారు.

## నేడు,రేపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన

-మంత్రి పొంగులేటి ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మంగళ, బుధ వారాల్లో పర్యటించనున్నారు.ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు.పర్యటనలో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో జరుగుతున్న దేవి నవరాత్రి ఉత్సవాలకు,బతుకమ్మ ఉత్సవాలకు హాజరు అవుతారని తెలిపారు.అదేవిధంగా పలు బాధిత కుటుంబాలను పరామర్శిస్తారని పేర్కొన్నారు. అలాగే ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఎంపీ రఘురాం రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## అక్షర ను ఆశీర్వదించిన టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి



తరంగాలు/ పరకాల

పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో జరిగిన పల్లెబోయిన మమత-రాజు దంపతుల ఏకైక కుమార్తె చి.అక్షర నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి వీరి వెంట లక్ష్మీపురం మాజీ సర్పంచి ఆముదాలపెల్లి మల్లేష్, క్రాంతి, మాజీ ఎంపీటీసీ పల్లెబోయిన శ్రీనివాస్, దాసరపు ప్రేమ్ కుమార్, ఇ,రవీందర్ మోహన్, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉన్నారు

# మండల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:

కేసముద్రం మండలం అర్పనపల్లి గ్రామంలో కేసముద్రం మరియు ఇనుగుర్తి మండల స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహణ కమిటీ అధ్యక్షులు షేక్ ఖాదర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా షేక్ ఖాదర్ మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువకులను, విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తాయని,గ్రామీణ స్థాయిలో ప్రోత్సాహం లభిస్తే గొప్ప క్రీడాకారులుగా తయారవుతారని, క్రీడలతో శారీరకంగా, మానసిక పటిష్టంగా తయారవుతారని తెలిపారు.కబడ్డీ క్రీడలు ఈనెల 8 మరియు 9 తేదీలలో నిర్వహించబడుతాయని, డ్యాన్స్ పోటీలు ఈనెల 10 వ తేదీన సాయంత్రం నిర్వహించబడతాయని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కబడ్డీ టోర్నమెంట్ ప్రధాన కార్యదర్శి ఏల్పుగొండ మధుకర్,ఉపాధ్యక్షులు గంధం రమేష్,కోశాధికారి గంధసిరి యాకాంబ్రం సాంస్కృతిక కమిటీ అధ్యక్షులు షేక్ జాని,ప్రధాన కార్యదర్శి బుడిగబోయిన అశోక్,ఉపాధ్యక్షులు సింగని వెంకటేష్, కోశాధికారి సింగని మహేష్, గ్రామ పెద్దలు చీర వీరస్వామి సభ్యులు కందాల రమేష్, షేక్ చాంద్ పాష, పిట్టల సుధాకర్, గంధం భరత్, షేక్ అజిత్, షేక్ ముజాహిద్, షేక్ సద్దాం లు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**-నెంబర్ ప్లేట్ లేని 40 ఆటోలకు జరిమాణా**

**-ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్.**



**భద్రాచలం:తరంగాలు**
వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ అన్నారు. పట్టణంలోని గత రెండు రోజులుగా నెంబరు ప్లేటు లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 40 ఆటోలను గుర్తించి, ఆదివారం స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు జరనామా విధించడం జరిగింది. అనంతరం ఆటోలకు నెంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసి, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ... వాహనదారులందరూ తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. ఆటో డ్రైవర్లు వాహనాలకు ప్లేట్ నెంబర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నెంబర్ ప్లేట్ లేని ఆటోలపై స్పెషల్ డ్రైవ్ నిర్వీర్యంగా కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## జన సేన పార్టీలో చేరిన కుంజం సత్యనారాయణమ్మ....

**-మంత్రి కందుల దుర్గేష్ పార్టీ కండువా కప్పి ఆహ్వానం...**



**ఎటపాక: తరంగాలు**
సంఘ సేవకురాలు కుంజం వీర వెంకట సత్యనారాయణమ్మ ఎటపాక జనసేన పార్టీ మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో సోమవారం రాజమహేంద్రవరం లోని టూరిజం ,సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ క్యాంపు కార్యాలయంలో మంత్రి పార్టీ కడువా వేసి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సంధర్భంగా సత్యనారాయణమ్మ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన మండల అధ్యక్షులు గంగాధర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ సిద్ధాంతాలు,ఆశయాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కష్టపడతానని అన్నారు.

## నాలపై బ్రిడ్జి నిర్మాణం కోరకు వినతి పత్రం



**కూకట్ పల్లి తరంగాలు**
బాలానగర్ డివిజన్ పరిధిలోని కళ్యాణ్ నగర్ నుంచి నవజీవన్ నగర్ కు నాలాపై బ్రిడ్జి నిర్మించాల్సిందిగా కోరుతూ కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి సోమవారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నాయకులు లక్ష్మయ్య, రామ్మోహన్, పులి శ్రీకాంత్ ,పులి శివ ,తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి తరంగాలు**
శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లో దసరా పర్వదినం సందర్భంగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపంలో జరిగిన పూజ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి పి ఎస్ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా పి ఎస్ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి వేడుకలను ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో , శాంతి సౌభాగ్యలతో జీవించాలని పి ఎస్ సి చైర్మన్ గాంధీ ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మరబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మల్లేష్ యాదవ్,కోడిచెర్ల రాములు, మల్లేష్ గౌడ్, రాజు యాదవ్, శశాంక్, పవన్ మరియు కాలనీ వాసులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలకు విలువ లేదా?

**-కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సిపిఎం పార్టీ నాయకుల సూటి ప్రశ్న**



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**
కోటపల్లి మండలంలోని పేదలు,రైతులు ఈరోజు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఇరవై డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తాహాశీల్దార్ కు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సంకె రవి సీపీఎం జిల్లా కార్యదర్శి, బోడంకి చందు సీపీఎం చెన్నూర్ ఏరియా కార్యదర్శి కావేరి రవి సిపిఎం కొటపల్లి మండల కార్యదర్శి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలను అమలు జరపడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి. ఆవాస్ యోజన ద్వారా ఇండ్లు, పోడు భూములకు హక్కుపత్రాలు, పంటలకు గిట్టుబాటు ధర, ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజుల పని, రోజు కూలీ రూ:600 కల్పించడం లేదు.రేషన్ ప్రతి మనిషికి 20 కిలోల బియ్యం ఇవ్వాలి. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలం, రూ:10 లక్షలు ఇళ్లు నిర్మాణానికి సహాయం, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు నెలకు రూ 2500 రూపాయలు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రైతులందరికీ ఏలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయాలి, ఇండ్లకు, ఇండ్ల స్థలాలు పట్టా లివ్వాలి. కౌలు రైతులకు రైతుబంధు అమలు చేయాలి, మండలంలో కులవివక్ష నిర్మూలనకు తగిన చర్యలు చేపట్టాలి. కూలీ బందు ఇవ్వాలి. అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలి. మండలంలో ఉన్న హాస్పిటల్లో 24 గం:లు వైద్య సేవలు అందించాలి. ఖాళీగా ఉన్న డాక్టర్ మరియు సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలి. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్లు,మూత్రశాలలు, బెంచీలు, ఫ్యాన్లు, త్రాగునీరు అందించాలి.మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాల ఏర్పాటు



చేయాలి. ఈ కార్యక్రమంలో సీపీఎం చెన్నూర్ ఏరియా నాయకులు సిడం సమ్మక్క, సామల ఉమారాణి, బోగే నాగజ్యోతి,బోగే సత్యం, లక్ష్మక్క, CH.లక్ష్మణ్, బోయిరే రమాదేవి, జడల యామిని, బాపు, రాజన్న మహంకాళి, రామయ్య, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని భువనగిరి పట్టణంలో ముస్లింల ర్యాలీ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
మహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తరప్రదేశ్ గాజీయాబాద్ కు చెందిన నర్సింహానంద్ని కఠినంగా శిక్షించాలని భువనగిరి పట్టణం లో ముస్లిం మత పెద్దలు యువత ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ చేపట్టి పట్టణ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు లేఖ అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా మత పెద్దలు ముఫ్తి అజహార్, మౌలానా తౌసిఫ్, మౌలానా ఫెరోజ్, ముస్లిం జేఏసీ నాయకులు అతహర్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి దైవ దూత మహమ్మద్ ప్రవక్త అంటే ముస్లింలకు అత్యంత ప్రేమ అని ప్రవక్త మొత్తం ప్రపంచ మానవాళి కొరకు శాంతిని బొదించుట కొరకు వచ్చారని అలాంటి వారిపై అనుచిత వ్యాఖ్యాలు చేసి ముస్లిం ల మనోభావాలను దెబ్బతీయడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 నుండి 28 వరకు ఉన్న మత స్వేచ్ఛ హాక్కును హరించే విధంగా భారత దేశంలో కొంత మంది పని కట్టుకుని ఇస్లాంపై మరియు వారి ఆచారాలపై కించపరిచే విధంగా వ్యవహారిస్తున్నారని దుయ్యాబట్టారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏ మతం వారైనా వేరొక మతం వారిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేస్తే కఠినంగా శిక్షించే విధంగా చట్టాలు తేవాలని కోరారు. మరొక్క సారి ఎవరైనా ఇస్లాంను కానీ మహమ్మద్ ప్రవక్త ను కించపరిచే విధంగా వ్యవహారిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమియాత్ ఉలేమా, తహఫ్ఫుజే షేరియత్, ముస్లిం జేఏసీ నాయకులు ముఫ్తి అజహార్, మౌలానా తౌసిఫ్, మౌలానా ఫెరోజ్, హాఫిజ్ ఇమాద్, హాఫిజ్ సాజీద్,ఇబ్రహీం,ఇమ్రాన్ మరియు ముస్లిం నాయకులు అభిద్ అలీ, అమీన్, షైక్ మీరా, సలాఉద్దీన్ మజాహార్, సాజిద్, ఏజాజ్, లాయిక్ అహ్మద్, జలీల్, ఇంతియాజ్,యూనుస్, రహీం, సిరాజ్, సల్మాన్, అహ్మద్, సమీర్, అడ్డు, ముజహిద్,నాజిమ్, జాకిర్,మరియు ముస్లిం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అమ్మ దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి





**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కొంపల్లి మున్సిపాలిటీ పరిధి శివాలయం, కనకదుర్గా దేవాలయం, అపర్ణ పామ్ మిడోస్ లో నిర్వహించిన దుర్గాదేవి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు మాట్లాడుతూ....

**శివాలయంలో....**
కొంపల్లి గ్రామ శివాలయంలో మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గా దేవి నవరాత్రి వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ అమ్మవారిని కొలవడం ద్వారా ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించడంతో పాటు అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయన్నారు.



**కనకదుర్గమ్మ దేవాలయంలో....**
కనక దుర్గమ్మ దేవాలయంలో కౌన్సిలర్ జందా కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి నవరాత్రి పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలలో అతి పెద్ద పండుగ దసరా అని, దసరా పండుగకు ముందు అమ్మవారిని నవరాత్రుల పాటు అత్యంత వైభవంగా పూజిస్తూ నిర్వహించే పండుగ దుర్గా నవరాత్రి వేడుకలు అని అన్నారు.

**అపర్ణ పామ్ మిడోస్ లో...**
అపర్ణ పామ్ మిడోస్ నందు కొంపల్లి బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సంగీతా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అమ్మవారి నవరాత్రి వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై దుర్గమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజలంతా ఐకమత్యంతో, భక్తి భావంతో నిర్వహించుకునే పండుగ దసరా పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, ముఖ్య నాయకులు లక్ష్మణ్ గౌడ్, కృష్ణ సాగర్, వేణు యాదవ్, మురళీ యాదవ్, భూ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు మరియు సభ్యులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కడ్తాల్ తరంగాలు**
కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. కడ్తాల్ మండల కేంద్రంలో 30పడకల ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్డీఓ కార్యాలయం, నాలుగు మండలాలకు రెగ్యులర్ సర్వేయర్, నియోజక వర్గ మండలాల విలేకరులకు ఇళ్ల స్థలాలు, ఎన్నో ఏళ్ల నుంచి సాగు చేస్తున్న చిన్నకారు రైతులకు పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, ఆర్డీఓ అనంత రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు బాలాజీసింగ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, తహశీల్దార్ ముంతాజ్ బేగం, ఆమనగల్లు తహశీల్దార్ లలిత, కడ్తాల్ మండల ప్రత్యేక అధికారిని సుజాత, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ బొజ్జాను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి



**హైదరాబాద్ తరంగాలు**
ఇటీవల కన్నుమూసిన పౌర హక్కుల నేత బొజ్జా తారకం సతీమణి, సీనియర్ ఐఏఎస్ అధికారి రాహుల్ బొజ్జా మాతృమూర్తి.. ప్రముఖ రచయిత్రి బి.విజయభారతి సంస్మరణ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరయ్యారు. ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాహుల్ బొజ్జను మంత్రి కోమటిరెడ్డి పరామర్శించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన మొట్టమొదటి దళిత మహిళ విజయభారతి అని గుర్తు చేసుకున్నారు. ఆమె తండ్రి బోయి భీమన్న అద్భుతమైన రచనలు చేశారని.. వారి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని విజయభారతి కూడా ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యంలో విశేష కృషి చేశారని కోమటిరెడ్డి నెమరువేసుకున్నారు.

# వ్యవసాయ పొలంలో ఈతముక్కల నాటిన రెవెన్యూ శాఖ మంత్రి



**వెల్దండ తరంగాలు**
వెల్దండ కేంద్రంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ వ్యవసాయ పొలంలో ఈతమొక్కలు నాటిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ ఇతర నాయకులు..

# గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**తరంగాలు శాయంపేట**
మండలంలోని గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లత లక్ష్మారెడ్డి ల కుమారుడు సోమవారం నూతన గృహప్రవేశ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి పాల్గొని అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, నాయకులు మారేపల్లి మోహన్, కరణ్ బాబు, రాజేందర్ పాల్గొన్నారు.

# ఆశా వర్కర్లతో బిపీ, షుగర్ టెస్టులు చేయించొద్దండి

**-తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బి. జయలక్ష్మి**



**వనపర్తి తరంగాలు**
తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అక్టోబర్ 7న మర్రికుంట పాలకేంద్రం నుండి భారీ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం కలెక్టర్ కార్యాలయం చేరుకొని ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ధర్నాకు ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పి జయలక్ష్మి గారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఆశ వర్కర్లతో బిపి షుగర్ టెస్టులు చేయించడం సరికాదని ఈ పని చేయాల్సింది ఆశ వర్కర్లు కాదని ల్యాబ్ టెక్నీషియన్లు శిక్షణ పొందిన వారు మాత్రమే చేయగలరని అలాంటిది వీరితో చేయించడం సబబు కాదని రాష్ట్రంలో ఎక్కడ ఇలాంటి టెస్టులు చేయించడం లేదని ప్రత్యేకంగా వనపర్తిలో ఎందుకు ఈ రకంగా ఆశలతో చేయిస్తున్నారని వారు విమర్శించారు ఇలాంటి టెస్టులో ఆశ వర్కర్లు చేయాలని ఆశ వర్కర్లు చేయాల్సిన పనులను పక్కనపెట్టి ఇలాంటి పనులు చేస్తున్నారు పనిభారాన్ని పెంచి వేధింపులకు గురి చేస్తున్నారు అదనపు పనులను చేయిస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని పని భారాన్ని తగ్గించాలని వారు విమర్శించారు పెండింగ్ లో ఉన్న సెప్టెంబర్ నెల పారితోషకం వెంటనే ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న టిపి డబ్బులు ఇవ్వాలి 2023-24 లెప్రసి సర్వే డబ్బులు ఇవ్వాలి 2024 పల్స్ పోలియో డబ్బులు ఇవ్వాలని ఎం సి హెచ్ లో ఆశాలకు రెస్ట్ రూమ్ కేటాయించాలని స్మార్టమి డబ్బాలను ఆశలకి వర్కర్లతో మోహించరాదని ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పండగ సెలవులు ఇతర సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండ్ల రాజు పుట్ట ఆంజనేయులు సిఐటియు జిల్లా జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ సునీత ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి భాగ్య యూనియన్ జిల్లా నాయకులు ఇందిరా సత్యమ్మ గోవిందమ్మ జ్యోతి శ్యామల సుజాత మంజుల లక్ష్మీదేవి కల్పన తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించాలి

**-వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి**



**వనపర్తి తరంగాలు**
యువత క్రీడల్లో రాణించాలని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామంలో గ్రామస్తులు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అన్నారు.

# ఎమ్మెల్యే ను కలిసిన శివాజీ యువజన సంఘం సభ్యులు



**వలిగొండ తరంగాలు**
శివాజీ యువజన సంఘం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉత్సవ కమిటీ అధ్యక్షులు శిష్టి సతీష్ ఆధ్వర్యంలో శివాజీ యువజన సంఘం సభ్యులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలని ఎమ్మెల్యే ను కోరారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు మాటూరి శివకుమార్ ప్రధాన కార్యదర్శి మైసోళ్ళ ప్రవీణ్. కార్యదర్శులు నాగల్లి పాండు మైసోళ్ళ వేణు .కల్కూరి మధు పాల్గొన్నారు

# శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి తరంగాలు**
స్వాగతం పలికిన నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మరియు ఉత్సవ కమిటీ కల్వకుర్తి పట్టణంలో సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపన చేయడానికి విచ్చేసిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, ఆలయ ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఉత్సవ కమిటీ చైర్మన్ గంప శ్రీనివాస్ లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్ల పెల్లి శ్రీధర్, కోశాధికారి శివ జగదీశ్వర్, మేడిశెట్టి సురేష్ , ఉప్పు అంజనేయులు, వాస శేఖర్, దాచేపల్లి శ్రీనివాస్,, రాజు నారాయణ, తో పాటు పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చొరవతో తాగునీటి బోరు ఏర్పాటు

**-కృతజ్ఞతలు తెలిపిన 27వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ**



**వనపర్తి తరంగాలు**
వనపర్తి లోని 27వ వార్డు సాయి నగర్ కాలనీలో స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం అయ్యింది. కాలనీలోని ప్రజలు వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ ఆధ్వర్యంలో తాగు నీటి సదుపాయాన్ని కల్పించాలని ఇటీవల ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా సోమవారం కాలనీలోని పార్కులో బోరు ను వేయించి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ లక్ష్మీదేవమ్మ, వినోద్ గౌడ్, శివ గౌడ్, కాలనీవాసులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# గురుకుల పాఠశాలలో అదనపు గదుల కు శంకుస్థాపన



**వెల్దండ తరంగాలు**
వెల్దండ మండల కేంద్రంలో సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల కళాశాలలో ఒక కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రాష్ట్ర రెవిన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శాసనమండలి సభ్యులు కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, పాల్గొన్న వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ ఎన్నం భూపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## ఓలా ఎలక్ట్రిక్ షేర్లు డమాల్..

-కునాల్ వర్సెస్ భవిష్ అగర్వాల్ సోషల్ మీడియా వార్ కారణమా..?!



ప్రముఖ కమెడియన్ కునాల్ కమ్రా, ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్ మధ్య సోషల్ మీడియాలో తలెత్తిన వివాదం.. ఓలా ఎలక్ట్రిక్ షేర్ భారీ పతనానికి కారణమైంది. ఐపీఓ ద్వారా ఇటీవలే దేశీయ స్టాక్ మార్కెట్లలో ఓలా ఎలక్ట్రిక్ లిస్టింగ్ అయింది. కానీ, ఓలా ఎలక్ట్రిక్ తన స్కూటర్ల సర్వీసింగ్ తదితర సేవలపై సోషల్ మీడియాలో కస్టమర్లు చేస్తున్న ఫిర్యాదులపై కునాల్ కమ్రా.. ఎక్స్ (మాజీ ట్విట్టర్)లో పోస్ట్ పెట్టడంతో వివాదం మొదలైంది. ఇటీవల 48 శాతం పతనమైన ఓలా ఎలక్ట్రిక్ షేర్ సోమవారం ఎన్ఎస్ఈలో 8 శాతం నష్టంతో రూ.90.37 వద్ద ట్రేడయింది.ఓలా ఎలక్ట్రిక్ సంస్థలకు తగినన్ని సర్వీస్ సెంటర్లు లేవని, ఫలితంగా కస్టమర్లు విసుగెత్తి పోతున్నారని కునాల్ కమ్రా చేసిన పోస్టుపై భవిష్ అగర్వాల్ రియాక్టయ్యారు. మీ కామెడీ కెరీర్ పూర్తి కాగానే ఇలా పెయిడ్ పోస్టులు పెడుతున్నావని అంటూ.. తమ ఓలా సర్వీస్ స్టేషన్ వద్ద డ్యూటీ చేస్తే కామెడీ షోలతో వచ్చే ఆదాయం కంటే ఎక్కువ ఇస్తానంటూ ప్రతిగా పోస్టు పెట్టారు. కునాల్ కమ్రా కూడా అసంతృప్తిగా ఉన్న కస్టమర్లకు పూర్తిగా రీఫండ్ చేస్తారా అంటూ.. భవిష్ అగర్వాల్‌ను సవాల్ చేశారు ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్, కమెడియన్ కునాల్ కమ్రా మధ్య నెటిజన్లు తమ అభిప్రాయాలు షేర్ చేశారు. కస్టమర్ల ఇబ్బందులను పట్టించుకోకుండా ఓ కమెడియన్‌తో వాదనకు దిగడం సరి కాదంటూ భవిష్ అగర్వాల్ తీరును కొందరు నిరసించారు. కునాల్ కమ్రా వంటి వ్యక్తుల పోస్టులు పట్టించుకోవద్దని మరికొందరు వ్యాఖ్యానించారు

# తగ్గుతున్న ఆస్తులు.. ప్రపంచ సంపన్నుల జాబితా నుంచి ఔట్!

భారత స్టాక్ మార్కెట్ రెండు రోజులుగా భారీగా పతనమవుతోంది. ఈ క్షీణత కారణంగా రిలయన్స్ గ్రూప్ చైర్మన్ ముఖేష్ అంబానీ, అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ ఆస్తులు గణనీయంగా తగ్గాయి. ప్రపంచ సంపన్నుల జాబితాలో టాప్ 10లో వీరు లేరు. అయితే 2004కి ముందు పేరు తెలియని వ్యక్తి గత తొమ్మిది నెలల్లో 78 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.6.52 లక్షల కోట్లు సంపాదించాడు. ప్రపంచ సంపన్నుల జాబితాలో రెండో స్థానానికి చేరుకున్నాడు. ఆ వ్యక్తి ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్‌బర్గ్.

### 2004లో ఫేస్‌బుక్

మార్క్ జుకర్‌బర్గ్ 20 ఏళ్ల క్రితం 2004లో ఫేస్‌బుక్‌ని స్థాపించారు. ఇప్పుడు కేవలం 20 ఏళ్లలో ప్రపంచంలోనే రెండో అత్యంత సంపన్నుడిగా నిలిచాడు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌ను మెటా సీఈవో జుకర్‌బర్గ్ అధిగమించారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. మార్క్ జుకర్‌బర్గ్ నికర



విలువ 206.2 బిలియన్ డాలర్లు, అంటే దాదాపు 17.22 లక్షల కోట్లు.

### 9 నెలల్లో 6.52 లక్షల కోట్లు:

మార్క్ జుకర్‌బర్గ్ సంపద 2024 మొదటి 9 నెలల్లో 78 బిలియన్ డాలర్లు పెరిగిందిజ అంటే దాదాపు రూ.6.52 లక్షల కోట్లు. మెటా షేర్‌లో 70% పెరుగుదల కారణంగా ఈ సంపద పెరిగింది. మెటా కృత్రిమ మేధస్సు సాంకేతికతపై పెట్టుబడిదారులు పెరిగాయి. దీని వల్ల మార్క్ జుకర్‌బర్గ్ బాగా లాభపడ్డారు. లో పెట్టుబడి పెట్టడం ద్వారా మెటా విజయానికి ఆజ్యం పోసింది. అంతకుముందు 2022లో కంపెనీ ఇబ్బందుల్లో పడింది. ఆ తర్వాత కాస్ట్ కటింగ్ కారణంగా 21 వేల మంది ఉద్యోగులను తొలగించారు. అయితే, దీని తర్వాత కంపెనీ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని తిరిగి పొందింది మరియు కంపెనీ మళ్లీ స్థిరపడింది.

### ప్రపంచంలోని టాప్ 5 ధనవంతులు:

ఎలాన్ మస్క్ 256 బిలియన్ డాలర్లు (దాదాపు 21.40 లక్షల కోట్లు)
మార్క్ జుకర్‌బర్గ్– 206.2 బిలియన్ డాలర్లు (దాదాపు 17.22 లక్షల కోట్లు)
జెఫ్ బెజోస్– 205.1 బిలియన్ డాలర్లు (దాదాపు 17.13 లక్షల కోట్లు)
బెర్నార్డ్ ఆర్నాల్ట్– 203 బిలియన్ డాలర్లు (దాదాపు 16.96 లక్షల కోట్లు)
వారెన్ బఫెట్– 121.7 బిలియన్ డాలర్లు (దాదాపు 10.16 లక్షల కోట్లు)

# లాట్ మొబైల్స్‌లో దసరా, దీపావళి ఆఫర్లు

మొబైల్ రిటైల్ చెయిన్ లాట్ మొబైల్స్ దసరా, దీపావళి పండగల సందర్భంగా ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నట్లు ప్రకటించింది. స్మార్ట్‌ఫోన్లు, టివిలు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రానిక్స్ పరికరాల కొనుగోళ్లపై ఇది వరకు ఎప్పుడూ లేని విధంగా 40 శాతం వరకు తగ్గింపును అందిస్తున్నామని ఆ సంస్థ డైరెక్టర్ ఎం అఖిల్ తెలిపారు. రూ.9,999 వరకు విలువ చేసే ప్రతీ కొనుగోలుపై ఖచ్చితమైన బహుమతులు పొందవచ్చున్నారు. కొనుగోళ్లపై 10 శాతం వరకు తక్షణ క్యాష్ బ్యాక్, జీరో డౌన్ పేమెంట్, నోకాస్ట్ ఇఎంఐ ఫైనాన్స్ స్కీమ్స్, ఎస్‌బిఐ క్రెడిట్ కార్డుపై 5




శాతం వరకు తగ్గింపు అందిస్తున్నామన్నారు. వినియోగదారులు దగ్గరలోని లాట్ మొబైల్స్‌ను సందర్శించి ఆఫర్లను పొందవచ్చని లాట్ మొబైల్స్ డైరెక్టర్ ఎం సుప్రజా పేర్కొన్నారు.

# టీమిండియా పాకిస్థాన్‌కు రావడం ఖాయం.. పీసీబీ చీఫ్ ధీమా

వచ్చే ఏడాది పాకిస్థాన్ ఆతిథ్యమిస్తున్న చాంపియన్స్ ట్రోఫీ లో భారత జట్టు ఆడడంపై అనిశ్చితి నెలకొంది. భద్రత కారణాల దృష్ట్యా దాయాది దేశానికి ఆటగాళ్లను పంపేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి సుముఖంగా లేదు. చాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియాను పాక్‌కు పంపాలా? వద్దా? అనేది ప్రభుత్వ నిర్ణయం తీసుకుంటుందని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా సైతం చెప్పేశాడు. అయితే.. అందుకు విరుద్దంగా పాకిస్థాన్ మాత్రం భారత్ మాత్రం కచ్చితంగా తమ దేశం వస్తుందని, చాంపియన్స్ ట్రోఫీ ఆడుతుందని ధీమాతో ఉంది.సోమవారం ఆ దేశ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ సైతం భారత జట్టు మెగా టోర్నీలో ఆడడం పక్కా అని ఆశాభావం వ్యక్తం చేశాడు. 'భారత జట్టు తప్పకుండా రావాలి. టీమిండియా పాక్ పర్యటనను రద్దు చేసుకుంటుందనిగానీ లేదా వాయదా వేసుకుంటుందనిగానీ నేను అనుకోవడం లేదు. పాక్ గడ్డ మీద అన్ని జట్లతో చాంపియన్స్ ట్రోఫీని విజయవంతంగా నిర్వహిస్తామని మేము ఆత్మవిశ్వాసంతో ఉన్నాం. ఇక షెడ్యూల్ సమయానికి మ్యాచ్‌ల నిర్వహణకు స్టేడియాలు సిద్ధమతాయి.




ఒకవేళ ఎక్కడైనా పనులు పూర్తి కాకుంటే టోర్నీ తర్వాత వాటి మీద దృష్టి పెడుతాం' అని పీసీబీ చీఫ్ నఖ్వీ తెలిపాడు. షెడ్యూల్ ప్రకారం వచ్చే ఏడాది ఫిబ్రవరిలో చాంపియన్స్ ట్రోఫీ పాకిస్థాన్‌లో జరుగనుంది. ఆతిథ్య హక్కులు దక్కించుకున్న పీసీబీ ఇప్పటికే కొత్త స్టేడియాల నిర్మాణం, పాత వాటికి మరమ్మతుల పనులను శరవేగంగా చేపడుతోంది. కానీ, బీసీసీఐ మాత్రం భారత జట్టును పాక్‌కు పంపేందుకు సిద్ధంగా లేదు. అవసరమైతే హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ జరపాలని డిమాండ్ చేస్తోంది. ఇదే విషయాన్ని కాన్పూర్ టెస్టు సందర్భంగా రాజీవ్ శుక్లా వెల్లడించాడు.'చాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్ నిర్వహించనుంది. అయితే.. నిరుడు ఆసియా కప్ కూడా ఆ దేశంలోనే జరగాల్సింది. కానీ, బీసీసీఐ డిమాండ్‌తో హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని జరిపారు. ప్రస్తుతానికైతే పాకిస్థాన్‌కు జట్టును పంపాలా? వద్దా? అనే విషయం చర్చకు రాలేదు. ఆ విషయంలో భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని మేము పాటిస్తాం' అని శుక్లా తెలిపాడు.

### అడుగుపెట్టక తప్పదా

సరిహద్దు వివాదాల కారణంగా 2013 తర్వాత భారత్, పాక్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగలేదు. పాక్‌కు టీమిండియా వెళ్లలేదు. అయితే.. ఆసియా కప్ హైబ్రిడ్ మోడల్‌లో జరిగినా సరే నిరుడు వన్డే వరల్డ్ కప్ టోర్నీలో ఆడేందుకు బాబర్ ఆజాం నేతృత్వంలోని పాక్ జట్టు భారత్‌కు వచ్చింది. దాంతో.. ఈసారి చాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా దాయాది గడ్డపై అడుగుపెట్టక తప్పని పరిస్థితి ఏర్పడింది.

# టీ20ల్లో కోహ్లీ రికార్డును బ్రేక్ చేసిన హార్దిక్ పాండ్యా

టీ20ల్లో విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును హార్దిక్ పాండ్యా బ్రేక్ చేశాడు. గ్వాలియర్‌లో ఆదివారం బంగ్లాదేశ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా కీలక పాత్ర పోషించాడు. తొలి బౌలింగ్‌లో 4 ఓవర్లలో 26 రన్స్ ఇచ్చి ఓ వికెట్ తీసుకున్నాడు. ఆ తర్వాత బ్యాటింగ్‌లో అతను దుమ్మురేపాడు. కేవలం 16 బంతుల్లోనే 39 రన్స్ చేశాడు. దాంట్లో అయిదు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. 243.75 స్ట్రయిక్ రేట్‌తో అతను చెలరేగిపోయాడు. అయితే ఆ హిట్టింగ్ సమయంలోనే.. కోహ్లీ రికార్డును పాండ్యా బ్రేక్ చేశాడు.ఇప్పటి వరకు టీ20ల్లో.. సిక్సర్‌తో టీమిండియాను అయిదుసార్లు గెలిపించాడు పాండ్యా.



గతంలో కోహ్లీ పేరిట ఉన్న రికార్డును అతను బ్రేక్ చేశాడు. కోహ్లీ ఇప్పటి వరకు నాలుగు సార్లు సిక్సర్‌తో భారత జట్టుకు విజయాన్ని అందించాడు. ఇక టీ20ల్లో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన నాలుగవ బౌలర్‌గా హార్దిక్ పాండ్యా నిలిచాడు. 87 వికెట్లు తీసిన పాండ్యా.. ఆ ఫార్మాట్‌లో నాలుగవ స్థానంలో ఉన్నాడు. హర్షదీప్ సింగ్ ఖాతాలో 86 వికెట్లు ఉన్నాయి. భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా యజువేంద్ర చాహల్ నిలిచాడు. అతను ఇప్పటి వరకు 96 వికెట్లు తీసుకున్నాడు. బంగ్లాతో మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా ఓ వెరైటీ షాట్ కొట్టాడు. తస్కిన్ వేసిన బౌన్సర్‌ను .. వికెట్ కీపర్ మీదుగా బాదాడు. శరీరం మీదకు వచ్చిన బౌన్స్‌ను.. కేవలం తన బ్యాట్‌తో కీపర్ వైపు మళ్లించాడు. ఆ బంతి బౌండరీకి వెళ్లింది. ఆ స్ట్రోక్‌కు చెందిన వీడియోను బీసీసీఐ తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేసింది.

# స్పోర్ట్స్

## అటాకింగ్ మరిచి ఆత్మరక్షణలో ఓపెనర్లు.. ఇలాగైతే సెమీస్ కష్టమే..?

మహిళల టీ20 వరల్డ్ కప్‌లో భారీ అంచనాల నడుమ భారత జట్టు అతికష్టమ్మీద బోణీ కొట్టింది. తొలి పోరులో న్యూజిలాండ్‌కు కనీస పోటీ ఇవ్వని టీమిండియా.. రెండో



మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారీ తేడాతో గెలిచే అవకాశాన్ని పోగొట్టుకుంది. 106 పరుగుల లక్ష్యాన్ని దాదాపు ఆఖరి ఓవర్ దాకా తీసుకెళ్లి మైనస్ రన్ రేటుతో పట్టికలో మూడో స్థానంలో నిలిచింది. ఈ రెండు మ్యాచుల్లో ప్రత్యర్థి వేరు కావొచ్చు.. కానీ మన అమ్మాయిల ఆట మాత్రం అధ్వాన్నంగా సాగింది.శుభారంభం దక్కకపోవడంతో తొలి మ్యాచ్‌లో భారత బౌలర్లు విఫలమవ్వగా న్యూజిలాండ్ కొండంత స్కోర్ కొట్టింది. అలాంటప్పుడు అటాకింగ్ గేమ్‌తో కీవీస్ బౌలర్లపై విరుచుకుపడి వాళ్ల స్థైర్యాన్ని దెబ్బతీయాల్సిన ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధానలు ఆత్మరక్షణ ధోరణి అవలంబించగా.. మిడిలార్డర్ మీద గెలుపు భారం పడింది. పాక్‌పై కూడా అదే పరిస్థితి. హిట్ పెయిర్‌గా పేరొందిన షఫాలీ, మంధానలు న్యూజిలాండ్‌పై 11 , పాక్‌పై 18 పరుగులు జోడించారంతే. రెండు మ్యాచుల్లోనూ శుభారంభం దక్కకపోవడంతో ఆ తర్వాత వచ్చిన జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్‌లు ఒత్తిడికి లోనై వికెట్ పారేసుకున్నారు. చిరకాల ప్రత్యర్థి పాక్ మీద అయితే.. భారత బ్యాటర్లు బౌండరీల కంటే సింగిల్స్ మీదే ఫోకస్ పెట్టారు. దాంతో.. దాయాది బౌలర్లు ఇదే అదనుగా డాట్ బాల్స్‌తో ఒత్తిడి పెంచారు.అయ్యో ఓటమి తప్పదా? అనుకున్న దశలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సాధికారిక ఇన్నింగ్స్ ఆడి జట్టును ఒడ్డున పడేసింది. ఇక హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం సెమీస్ చేరాలంటే ఇక అన్నీ లీగ్ మ్యాచ్‌లు ఎక్కువ తేడాతో గెలవాల్సిన పరిస్థితి. తర్వాతి మ్యాచుల్లో శ్రీలంక, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్‌లతో భారత్ ఆడనుంది. ఈ మూడింటిలో ఏ జట్టును తేలికగా తీసుకోవడానికి లేదు. అందుకని సెమీస్ చేరాలంటే ఓపెనర్లు షఫాలీ, మంధాన మెరుపు ఇన్నింగ్స్ ఆడడం చాలా ముఖ్యం. ఇక బౌలింగ్‌లో తెలుగమ్మాయి అరుంధతి రెడ్డి మినహా ఎవరూ పెద్దగా రాణించడం లేదు.వరల్డ్ కప్ తొలి పోరులో కివీస్ భారీ స్కోర్ చేయడంలో మన అమ్మాయిల చెత్త ఫీల్డింగ్ ఓ కారణం. ఇక పాక్‌పై కూడా సలువైన రెండు క్యాచ్‌లున స్లిప్‌లో ఉన్న ఆశా శోభన నేలపాలు చేసింది. ఐసీసీ ట్రోఫీని అందుకోవాలంటే.. బ్యాటింగ్ ఒక్కటే కాదు బౌలింగ్, ఫీల్డింగ్ అన్నింటా రాణించాలి. అప్పుడే ట్రోఫీని అందుకోగలం అనే విషయం తెలిసినా పేలవమైన ఫీల్డింగ్‌తో భారత జట్టు భారీ మూల్యం చెల్లిస్తోంది



# వీరిద్దరి సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలనుంది

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2', 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. కరణ్ జోహార్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటానని చెప్పారు.




## 25న వస్తున్న పోట్టేల్ మూవీ

వకీల్‌సాబ్ ఫేం, టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, టీజర్‌లు తెగ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## సింగమ్ అగైన్ ట్రైలర్ విడుదల




అజయ్ దేవ్‌గణ్ హీరోగా రోహిత్ శెట్టి తెరకెక్కించిన చిత్రం 'సింగమ్ అగైన్'. అక్షయ్ కుమార్, రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, కరీనా కపూర్, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్లో రోహిత్ మార్క్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఆక్టటుకునేలా సాగింది. ఈ ఏడాది నవంబర్ ఈ సినిమా ఇది విడుదల కానుంది. బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి , అజయ్ దేవ్‌గణ్ కాంబోలో వస్తున్న ఈ తాజా చిత్రం సింగం అగైన్ బ్లాక్ బస్టర్ 'సింగం' ఫ్రాంచైజీకి బాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అజయ్ దేవ్‌గణ్ హీరోగా వచ్చిన ఈ సినిమాలు కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. ఇప్పుడు ఇదే సినిమాకు సీక్వెల్ రాబోతుంది. సింగం అగైన్ అంటూ వస్తున్న ఈ సినిమాలో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. కరీనా కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకుంది. రామాయణం బేస్డ్ చేసుకుని ఈ సినిమాను రూపోదించినట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ మూవీలో దీపికా పదుకొనే, టైగర్ ష్రాఫ్, రణ్‌వీర్ సింగ్, అక్షయ్ కుమార్, అర్జున్ కపూర్, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.




## లింగ సెకండాఫ్ మొత్తం మార్చేశారు

### దర్శకుడు కెఎస్ రవికుమార్ సంచలన వ్యాఖ్యలు

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ పై దర్శకుడు కె.ఎస్.రవికుమార్ ఆరోపణలు చేశారు. తమ కాంబోలో వచ్చిన 'లింగ' ఎడిటింగ్‌లో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారని అన్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవికుమార్ ఆ సినిమా పరాజయం గురించి మాట్లాడారు. ఎడిటింగ్ విషయంలో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారు. సీజేఐ (కంప్యూటర్ గ్రాఫిక్స్)కు నాకు ఏమాత్రం సమయం ఇవ్వలేదు. సెకండాఫ్ మొత్తాన్ని ఆయన మార్చేశారు. అనుష్కతో ఉండే ఒక పాట, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్‌ను తొలగించేశారు. కృతిమంగా ఉండే బెలూన్ జంపింగ్ సీన్ యాడ్ చేశారు. 'లింగ'ను గందరగోళం చేశారని రవికుమార్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. క.ఎస్.రవికుమార్‌కు కోలీవుడ్‌లో దర్శకుడిగా మంచి పేరు ఉంది. రజనీకాంత్‌తో ఆయన గతంలో 'ముత్తు', 'నరసింహ' చిత్రాలు తెరకెక్కించి విజయాన్ని అందుకున్నారు. వీరిద్దరి కాంబోలో 2014లో వచ్చిన చిత్రమే 'లింగ'. భారీ బడ్జెట్‌లో యాక్షన్ కామెడీ ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. రజనీకాంత్ ద్విపాత్రాభినయంలో కనిపించారు. సోనాక్షిసిన్హా, అనుష్క కథానాయికలు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలుచేసింది. మంచి వసూళ్లు రాబట్టినప్పటికీ పరాజయం అందుకుంది. ఈ సినిమా ఫలితం గురించి 2016లో రవికుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మా సినిమా రూ.150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అది అంత సులభం కాదు. కలెక్షన్లపరంగా మా సినిమా సూపర్‌హిట్' అని చెప్పారు.

## యుఫోరియాలో భూమిక కీలక పాత్ర



టాలీవుడ్ డైరెక్టర్ గుణశేఖర్ కాంపౌండ్ నుంచి కొత్త సినిమా వస్తుందని తెలిసిందే. యుఫోరియా టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ షార్ట్ టైటిల్ వీడియో ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. హోం బ్యానర్ గుణ హ్యాండ్ మేడ్ ఫిలిమ్స్‌పై నీలిమ గుణ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా గురించి చాలా కాలానికి ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. మళ్లీ 2 దశాబ్దాల తర్వాత కాంబినేషన్ రిపీట్ కాబోతుంది. ఒక్కడు డైరెక్టర్ గుణ్ శేఖర్, హీరోయిన్ భూమిక మరోసారి ఈ సినిమాకు కలిసి పనిచేస్తున్నారు. యుఫోరియాలో భూమిక కీలక పాత్రలో నటిస్తోంది. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ పోస్టర్‌ను షేర్ చేస్తూ పరోక్షంగా ఈ విషయంపై హింట్ ఇచ్చేసిందని తెలుస్తుండగా.. భూమిక ఇంతకీ ఎలాంటి పాత్రలో కనిపించబోతుందనేది సస్పెన్స్ నెలకొంది. భూమిక చివరగా అనుపమ్ పరమేశ్వరన్ లీడ్ రోల్ పోషించిన సినిమాలో నటించింది. గుణశేఖర్ ఇప్పటివరకు ఎవరూ టచ్ చేయని సరికొత్త కథాంశంతో యూత్ ఫుల్ సోషల్ డ్రామాగా సమకాలీన సామాజిక సమస్యల నేపథ్యంలో యుఫోరియా తెరకెక్కిస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com